LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

Visit Internet Edition @ www.jaminryot.com

స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడు

జమీన్‌రైతు

సంపుటి:75 సంచిక:8 20.2.2004 శుక్రవారం 12పేజీలు విడిప్రతి : రూ.3.00

డి.ఆర్.ఉత్తమలో విందుల పసందు

- బర్త్‌డే పార్టీలు, ఎంగేజ్‌మెంటు ఫంక్షన్లు, వివాహాలు తదితర శుభకార్యాలకు, కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్ టుగేదర్లు మరియు కాన్ఫరెన్స్‌లకు అత్యాధునిక వసతులతో, అన్ని హంగులతో బేంక్వెట్ హాల్స్ (అన్ని రకముల ఎలక్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)
- ప్రతి రోజూ వివిధ రకాల వెజ్&నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ. 160/-లకే

మరిన్ని వసతులతో మీకు స్వాగతం పలికే

మీ డి.ఆర్.ఉత్తమ ★ ★ ★ హోటల్

D.R. UTTHAMA ★★★ HOTEL

23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines

'ఇండియా టుడే'కి కోటిన్నర ప్రకటనల బిల్లు

చంద్రమాయతో తప్పులో కాలేసిన ఛీఫ్ సెక్రటరీ!

అడవి మృగాలను పెంపుడు పిల్లులుగా మార్చి ఆడించే సర్కస్ రింగ్ మాస్టర్‌కు; ముఖ్యమంత్రి చంద్రబాబుకు దగ్గరి పోలికలున్నాయి. ఆయన దివాణంలో ఊడిగానికి చేరే అధికారులు - వారెంత ధీమంతులైనా సరే - బిల్ల బంట్రోతులుగా మారక తప్పడం లేదు. ఏ కీలు పట్టి వంచితే ఏ అధికారి కీలుబొమ్మగా మారుతాడో చంద్రబాబుకు తెలిసినంతగా మరెవ్వరికీ తెలియదు. ఆ విద్యలో ఆయనకాయనే సాటి!

మన ఛీఫ్ సెక్రటరీ మోహన్‌కందాకు చాలా మంచి పేరుంది. నీతికి కట్టుబడిన వాడిగానే కాదు - డ్యూటీ పట్ల కమిట్‌మెంట్‌లోనూ రాజీపడని వ్యక్తి! హైదరాబాదులో, ఢిల్లీలో ఎన్నో కీలక శాఖల పెత్తనం చేసినా ఎప్పుడూ ఎవరూ వేలెత్తి చూపించే అవకాశం ఇవ్వలేదు. అంతటి ఉత్తమోత్తమ కెరీర్ ఇమేజ్ చంద్రబాబు చేతిలో పడి ఉఫ్‌మని గాలిలో కలిసి పోతున్నదిప్పుడు!

ఇండియా టు డే వారపత్రికలో మూడు పేజీల ప్రకటనల కోసం కోటి 65లక్షల రూపాయల ప్రభుత్వ ధనం చెల్లించింది - రాష్ట్ర ప్రభుత్వం. ప్రకటనలతో పాటుగా, చంద్రబాబు ఘనకీర్తిని వేనోళ్ల చాటుతూ ఒక కంప్యూటర్ సిడీని కూడా తమ పాఠకులకు పంచిపెట్టిందా పత్రిక! ఇండియా టు డే తెలుగు సంచికు పెద్దగా సర్క్యులేషన్ లేదు. వారి సమాచారం ప్రకారమే - 40వేల కాపీలు మాత్రం వెలవోతున్నది. వాస్తవ సర్క్యులేషన్ అందులో సగానికి లోపేనని తెలిసిన వారి అంచనా! ఇండియా టు డే ఇంగ్లీషు పత్రికకు దేశంలో ఎంతో గొప్ప

తరువా 7వపేజీలో

బావురు మంటున్న బెజవాడ నేతలు

విజయవాడ నగరంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి జెండా పండుగ వైఫల్యం రాష్ట్ర వ్యాప్త రాజకీయ సంచలనం సృష్టిస్తోంది. 15తేది ఒక ర్యాలీ, స్వరాజ్ మైదాన్‌లో బహిరంగ సభ జరిపారాయన. రెండింటికీ జనం లేరు. బహిరంగ సభ అయితే మరీ పరువు తీసింది. లక్ష మంది సునాయసంగా పట్టే మైదానంలో వందల సంఖ్యలో కూడా లేరు - జనం. పోలీసుల కంటే తక్కువ. గ్రామాల నుంచి లారీలు, ట్రాక్టర్లలో తరలించిన జనం కూడా సభ ప్రాంగణం వరకు రాకుండా; సినిమాలకు షికార్లకు వెళ్లిపోయారు.

బోసిపోయిన సభ

బోసిపోయిన గ్రౌండ్‌ను చూసి బావురుమనని తెలుగునేత లేదు.

కోస్తా ఆంధ్ర రాజకీయానికి కేంద్రం - విజయవాడ. గత ఎన్నికల్లో కృష్ణా జిల్లా ఓటర్లు తెలుగుదేశం పార్టీని నెత్తికెక్కించుకొని వూరేగించారు; కాంగ్రెస్ అడ్రస్ కన్పించకుండా చేశారు. అటువంటి జిల్లాలో తమ పార్టీ దారి తప్పిపోయేటట్లుందనడానికి ఈ బహిరంగ సభ ఒక సూచన అన్న నిజం అవగాహన కావడంతో తెలుగుదేశం నేతలకు పిచ్చి పట్టినట్లు వుంది. విజయవాడలోనే పార్టీ ఈ దుర్గతిలోకి దిగజారితే - కోస్తా జిల్లాలలో తమకేది దిక్కు అన్నది వీరి భయం.

తరువ 7వపేజీలో

జన్మదిన శుభాకాంక్షలు



మమ్మెంతో అభిమానించి మా అభివృద్ధికి నిరంతరం చేయూతనిస్తున్న మా దైవం

శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి గారి

69వ జన్మదిన సందర్భంలో వారు మరెన్నో జన్మదినోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము.



టి.బాలసుధాకర్
నెల్లూరు మున్సిపల్ 5వ డివిజన్ ఛైర్మన్

డా॥ సి. శ్రీధర్‌రెడ్డి
ఎ.పి.సి.సి. డాక్టర్స్ సెల్ కన్వీనర్





జన్మదిన శుభాకాంక్షలు


రాజకీయ రంగంలో అనూహ్యమైన విజయాలు సాధించి, అత్యున్నత స్థానాన్ని పొంది, దేశ రాజకీయాలలో కీలక శక్తిగా కొనసాగుతున్న మా రాజకీయ గురువు, ప్రియతమ నేత, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, నరసారావుపేట ఎమ్పీ

శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి గారికి

69వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ...

శ్రీమతి పందిళ్లపల్లి అరుణమ్మ
నెల్లూరు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు





జన్మదిన శుభాకాంక్షలు

మాజీ ముఖ్యమంత్రిగా, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడుగా, నర్సారావుపేట పార్లమెంట్ సభ్యునిగా ప్రతి నిత్యం ప్రజాసేవలో నిమగ్నమైన మా దైవం, మా పెద్దాయన శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి గారి

69వ జన్మదిన శుభ సందర్భంగా వారికి మా హృదయ పూర్వక శుభాకాంక్షలు అందజేస్తూ వారు మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తున్నాము.



బుర్లా నాగార్జునరెడ్డి
నేదురుమల్లి యువసేన

చేవూరు దేవకుమార్‌రెడ్డి
పిసిసి సభ్యులు



నెల్లూరు

* న్యూసెన్స్ మంత్రా? న్యూసెన్స్ మంత్రా?

ఎప్పుడూ న్యూస్‌లో వుండాలని తపనపడే రాజకీయవాదుల్లో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఒకరు. అందుకే ఆయనకు పోర్టుఫోలియో కూడా న్యూస్‌కు సంబంధించే వచ్చింది. సమాచారం అనే తెలుగు అర్థానికి ఇంగ్లీషు పదం ఇన్ఫర్మేషన్ అయినప్పటికీ - భావపర అనువాదం మాత్రం "న్యూస్" అనుకోవడం తప్పు కాదు. జిల్లా తెలుగుదేశం పార్టీలో ఈ రోజు అన్ని రకాల న్యూస్‌లకు కేంద్ర బిందువు చంద్రమోహన్‌రెడ్డి. సమ్మతీయులు, అసమ్మతీయుల దృష్టి అంతా ఆ ఒక్క ప్రాణం పైనే! తిట్టినా, పొగిడినా ఆయనే; కాంగ్రెస్‌వాదులు విమర్శల

డోలేంద్ర

జడివాన కురిపించేదీ ఆయనపైనే! పత్రికల వాళ్ల కళ్లు సైతం అనుక్షణం చంద్రమోహన్‌వైపే తిరుగుతుంటాయి; ఎక్కడో ఒక దగ్గర దొరక్కపోతాడా అని వెతుకుతుంటాయి. రేపటి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలిస్తే కైవారాలు, ఓడితే శాపనార్థాలు చంద్రమోహన్‌రెడ్డికే చెందుతాయి.

ఆదాల ప్రభాకరరెడ్డి నిష్క్రమణ తర్వాత జిల్లా తెలుగుదేశం పార్టీ బరువు సమస్తం తనే భరించాల్సి వస్తుందన్న నిజాన్ని చంద్రమోహన్‌రెడ్డి సక్రమంగా అవగాహన చేసుకొన్నట్లు కన్పించడం లేదు. అది గ్రహిస్తే ఆయన ప్రవర్తనలో, మాట తీరులో, నడకలో, వ్యవహారంలో మార్పు వచ్చి వుండేది. ఇప్పటి పరిస్థితి అటువంటి సంకేతమే లేదు. జిల్లాకంతటికీ ఆయనే ఏకైక నాయకుడు; కాని జిల్లాలోని ఏ తెలుగుదేశం నేత కూడా ఆయన్ను తమ నాయకుడిగా అంగీకరించే సూచన కన్పించడం లేదు. అందరికీ ఆయనంటే ఆగ్రహమే! అది ఆగ్రహం కాదు - ఆక్రోశం అంటాడేమో చంద్రమోహన్! కాంగ్రెస్‌లో కంటే స్వంత పార్టీలోనే విమర్శకులు, ప్రత్యర్థులు ఎక్కువ. ఆఖరకు జిల్లా రాజకీయాలతో సంబంధం లేని సినీనటి శారద సైతం మంత్రి పేరు చెప్తే మండిపడుతున్నది. ప్రభాకరరెడ్డి పార్టీ వదలి పోయినా - ఆయన రాజేసిన అసమ్మతి నిప్పుల కుంపటి మాత్రం చల్లారనే లేదు. నియోజకవర్గ స్థాయి నేత ఒక్కరూ చంద్రమోహన్‌రెడ్డితో మనఃస్ఫూర్తిగా లేరు. కొమ్మి లక్ష్మయ్యనాయుడు, పరసా రత్నం, వై.టి.నాయుడు, టి.రమేష్‌రెడ్డి వంటి వారందరూ తమ తమ అస్తిత్వాలు కాపాడుకోవాలని మాస్తున్నారే తప్ప, మంత్రిని నమ్ముకొని వుందాం అనే భావనలో లేరు. నల్లపరెడ్డి ప్రసన్న, వేణుగోపాలరెడ్డి, దుర్గాప్రసాద్‌ల దృష్టిలో ఈనాటికి ఆయన - న్యూసెన్స్ మంత్రి క్రిందే లెక్క.

జిల్లాలో తన వెంట ఒక్కరు కూడా లేకపోయినా జిల్లా బాధ్యత తాను భరించవలసి రావడం - ఒక విచిత్రమైన పరిస్థితి. తన రాజకీయ ప్రయాణంలో శత్రువులు తప్ప స్నేహితులే తోడు లేక పోవడానికి కారణం ఏమిటో చంద్రమోహన్‌రెడ్డి ఎప్పుడూ ఆత్మ విమర్శ చేసుకొన్నట్లు కన్పడరు. చేసుకొంటే - ఈ పాటికి తప్పెక్కడుందో అర్థమై వుండాలి! సరిదిద్దుకొనే వుండాలి!

నిజానికి ఇటు విపక్షం, అటు స్వపక్షం సమైక్యంగా సమరం చేయవలసినంత రాజకీయ సమర్థుడేమీ కాదు - చంద్రమోహన్‌రెడ్డి. ఆయన ఎవరికీ చేసిన

తొరవ 6వపేజీలో

In the Court of the Senior Civil Judge:: Nellore
E.P.No:137/2003::O.S.No:97/2000
Between
Jalakam Subbaiah... D.Hr
And
J. Kalyani Bai and 2 others...J.Dr's
To, JDR No:1. J.Kalyani Bai,
W/o.Janaki Ram Singh,
D.No:19/283, Kamati Street,
Nellore (Town)

ఆర్డరు 21 రూలు 22 నోటీసు

పై EPలో డిక్రీదారుడు మీకును నిమిత్తం మీ నోటీసు నిమిత్తం తే8.3.2004వ వాయిదా వేసి యున్నారు. కావున మీరు ఆ రోజున నీకుల ఆక్షేపణలను పైకోర్టు ఎదుట హాజరయి తెలుపుకొనవలసినది. లేనిచో మీ పరోక్షమున కేసు తీర్పునుంచెదరు.

D. Hanumantha Rao
Advocate for the D.Hr., Nellore



జన్మదిన కానుకగా వాకాటి నారాయణరెడ్డి బహుకరించిన 69కిలోల కేక్ కట్ చేసిన ఎస్.జనార్దనరెడ్డి; ప్రక్కన రాజ్యలక్ష్మమ్మ, పద్మనాభరెడ్డి తదితరులు.

మార్చి నెలాఖరు వరకు కాంగ్రెస్ అభ్యర్థులకు కలత నిద్రే!

నెల్లూరు జిల్లా కాంగ్రెస్ అభ్యర్థుల జాతకాలు బయటపెట్టడానికి ఎంత మాత్రం ఇష్టపడడం లేదు - నేదురుమల్లి జనార్దనరెడ్డి గారు. ఎవరెంత ప్రయత్నం చేసినా మూసిన గుప్పిట తెరవడం లేదాయన. నెల్లూరు జిల్లా వరకు జనార్దనరెడ్డి మాటే శిలాశాసనం అన్న సంగతి తెలిసిందే. 1978 నుంచి ప్రతి ఎన్నికలోనూ ఆ సాంప్రదాయం తప్పకుండా కొనసాగుతున్నది. మధ్యలో ఎందరెందరో ఎన్నెన్ని రకాలుగానో ఆయన నుంచి ఆ మంత్రదండం లాక్కోవడానికి ప్రయత్నించారు. కాని ఎవ్వరి తరమూ కాలేదు. ఇప్పుడూ అంతే. 1978 ఎన్నికలలోనే జనార్దనరెడ్డి శకం ప్రారంభమైంది. అప్పుడు 11 స్థానాలకు 10గెలిపించారాయన. రేపటి ఎన్నికలలోనూ ఆ రికార్డు పునరావృతం చేసి చరిత్ర సృష్టించాలన్నది ఆయన తలంపుగా కన్పిస్తున్నది. గెలుపు, ఓటమి అనే విచక్షణ చూపకుండా తన మనిషి అనుకొన్న వారికి టిక్కెట్ తెచ్చి ఇవ్వడం జనార్దనరెడ్డి రాజకీయ శైలి. ఈసారి మాత్రం దానిని తనకు తానుగా మార్చుకొంటున్నారాయన. తన, మన అనే మొగమాటాలకు పోకుండా కేవలం గెలిచే అవకాశాన్నే ప్రామాణికంగా ఎంచుకొని అభ్యర్థులను ఎంపిక చేయాలన్నది ఆయన నిర్ణయంగా కన్పిస్తున్నది. ఆ సూత్రం పాటిస్తే చాలా మంది పాతవారికి ఎసరు తప్పదు. వారెవరు, వారి స్థానంలో వచ్చేవారెవరు అన్నది ప్రశ్న. దానికి సమాధానం తెలిసిన వారు - జనార్దనరెడ్డి గారొక్కరే! కాని ఆయన మనసులో ఏముందో కనిపెట్టడం - బ్రహ్మతరం కూడా కాదు. దానితో అభ్యర్థిత్వాలు ఆశించే వారందరూ నారాలు


11 స్థానాల గెలుపు లక్ష్యంగా జనార్దనరెడ్డి పథకరచన!

చిట్లే మానసిక టెన్షన్‌తో నలిగి పోతున్నారు. పరిస్థితి చూస్తుంటే - మార్చి నెలాఖరు వరకు పెదవి విప్పేటట్లు కన్పించడం లేదాయన. అంత వరకు ఈ టెన్షన్ భరించడం కష్టమే పాపం!

దాదాపు ముప్పాతిక భాగం స్థానాలలో ఈసారి అభ్యర్థిత్వాల మార్పు తప్పదని అంచనా. కొన్నిటిలో కొత్త ముఖాలు ప్రత్యక్షం కాక తప్పదు; కొన్ని సిటింగ్ స్థానాలలోనూ మార్పు తప్పేట్లు లేదు. 11 సీట్లూ కైవశం లక్ష్యంగా పన్నే వ్యూహంలో ఆ సర్దుబాటు తప్పని సరి కావచ్చు. ఆ స్థానాలు ఏవి, వారెవరు అనేది మాత్రం అంతు చిక్కడం లేదు. అభ్యర్థులందరినీ జనార్దనరెడ్డి గారు సతాయిస్తుంటే -; జనార్దన్‌రెడ్డి గారిని నలిపి పారేస్తున్నాడు - ఆత్మకూరు ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్య. ఆయన తెలుగుదేశం పార్టీలో చేరడం దాదాపు ఖరారైనట్లే లెక్క. ఆ నిర్ణయం తీసుకున్నాడు కాని - దాని అమలు మాత్రం నిరవధికంగా వాయిదా వేస్తున్నాడు. కృష్ణయ్య తానొక్కడిగా తెలుగుదేశానికి వెళ్తడుమకోలేము. తన వెంట ఎంతో కొంత మందిని తీసుకవెళ్లి తీరుతాడు. వారు ఎవరు అనేది తేలితే - ఆత్మకూరు వ్యూహం రచించుకోవడం వీలౌతుంది. ఆయన అటువెళ్తే - ఇటు వచ్చేవారు ఎవరో కొందరుంటారు కదా? వారెవరో తెలిస్తే - పరిస్థితి తేటతెల్లం అవుతుంది. కృష్ణయ్యగారు దాన్ని తేల్చకుండా సతాయించి పారేస్తున్నారు.

తెలుగుదేశం అభ్యర్థిత్వ నిర్ణయాలు జరిగితే - ఆ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి రావడానికి చాలా మంది సిద్ధంగా వున్నట్లు వినికిడి! చాలా నియోజకవర్గాలలో ఈ వలసలు సృష్టించేందుకు జనార్దనరెడ్డి గారు పకడ్బందీ పథకం రచించి

తొరవ 7వపేజీలో





అభినందనలు



తల వంచని కలం యోధుడు, అకుంఠిత దీక్షాదక్షతలతో
జమీన్‌రైతును పత్రికా ప్రపంచంలో ధ్రువతారగా నిలిపిన

శ్రీ నెల్లూరు డోలేంద్ర ప్రసాద్ గారు

కేంద్ర చలన చిత్రాల సెన్సార్ బోర్డు సభ్యులుగా నియమితులైన

శుభవేళ అభినందన మందార మాల

పాణకా శివకుమార్‌రెడ్డి
పాణకా శ్రీనివాసులురెడ్డి
గూడూరు

సదరన్ సిలికాన్ మైన్స్
ఫోన్: 08624 - 251674

తుపాకుల కంటే ప్రమాదం!

నక్సలైట్లను ప్రతిఘటించడానికి గ్రామాలలో ప్రజలకు తుపాకులిస్తామని ప్రకటించాడు - ముఖ్యమంత్రి. గ్రామంలోకి నక్సలైట్లు వస్తే కాల్చి చంపమని ఉద్బోధించాడు. ముఖ్యమంత్రి నోట ఆ మాట వచ్చిందంటే - దాన్ని ప్రభుత్వ విధానంగానే పరిగణించాలి. ప్రక్కరోజు నుంచి విపక్షాలు, స్వపక్షాలు కూడా దీనిపై విమర్శల కెత్తుకొన్నాయి. ఏ రాజకీయ పార్టీ కూడా ముఖ్యమంత్రి ప్రతిపాదనకు సమ్మతి తెల్పలేదు. బిజెపి నేతలు సైతం - ఇది తప్పు అని తేల్చి చెప్పారు. కాంగ్రెస్‌వాదులైతే - నక్సలైట్లను అదుపు చేయడం ప్రభుత్వం వల్ల కావడం లేదని ముఖ్యమంత్రే అంగీకరించాడు కాబట్టి - పదవి నుంచి తప్పుకోవాలని ప్రచారం మొదలు పెట్టారు. అంతే - చంద్రబాబు అమాంతం ప్లేటు మార్చేశాడు. నేనసలు తుపాకులిస్తానని అననేలేదు; ప్రతిపక్షాలు అనవసరంగా ఈ వివాదాన్ని రేకెత్తించి, రచ్చ చేస్తున్నాయి అంటున్నారాయన.

ఆడి తప్పడం రాజకీయవాదులకు అలవాటే. కానీ దానికీ సమయ, సందర్భాలుండాలి కదా? ముఖ్యమంత్రి ఆ [illegible] ప్రకటన చేసింది [illegible] అంతరంగిక సమా[illegible] వేశాలలో కాదు; బహిరంగ ప్రదేశంలో! ఆయన మాటలు జనం విన్నారు, విలేఖరులూ విన్నారు, వీడియోలో రికార్డు చేశారు, టివిలలో ప్రసారం చేశారు. పత్రికలు దాన్ని పతాక శీర్షికలో ప్రచురించాయి. ఆ తర్వాత నాలుగు రోజులపాటు దానిపై చర్చ జరిగింది. అదంతా పత్రికలలో ప్రముఖంగా వచ్చింది. ముఖ్యమంత్రి నిజంగా ఆ మాట అనకపోయి వుంటే తొలిరోజే ఖండించి వుండాలి; పత్రికలను మందలించి వుండాలి. కానీ నాలుగు రోజులు నిద్రపోయి, అప్పుడే మేలుకున్నట్లు మాట్లాడడం ఎంత పరువు తక్కువ పని? ముఖ్యమంత్రి అంటే ఏడున్నర కోట్ల మందికి పాలకుడు; ప్రజలకు బాధ్యుడు. ఆ బాధ్యత నెరవేర్చాలంటే అతడిపై ప్రజలకు విశ్వాసం వుండాలి. దాన్ని నిలబెట్టుకోవడానికి ఆ పదవిలో వుండేవారు ఎన్నో జాగ్రత్తలు పాటించాలి. సిగ్గరితనం, సంయమనం ప్రదర్శించాలి; ఒక మాట చెప్తే ప్రజలు నమ్మే పరిస్థితి కల్పించుకోవాలి. అది మాని - ఇటువంటి చకచకారు రాజకీయానికి తెగబడితే ప్రజలు ఆయన్ను ఎట్లా నమ్మాలి. ఇప్పుడిపని చేసినవాడు - రేపు మరే విషయంలోనైనా అదే తీరు కదా? ఆయన చెప్పే ఏ మాటైనా, చేసే ఏ ప్రకటనయినా అంతే కదా? ప్రజలకు తుపాకులు ఇవ్వడం మంచిదా, చెరుపా అన్న చర్చకు ఇక్కడ నిమిత్తం లేదు. అసలా ప్రతిపాదనే లేదని స్పష్టం చేసినప్పుడు ఇంక ఆ ప్రసక్తి అనవసరం . అయితే తుపాకుల కంటే ప్రమాదకరమైనది - ముఖ్యమంత్రి ధోరణి! తుపాకి గుండు ఒక్క గుండెను మాత్రమే ఛిద్రం చేయగల్గుతుంది; కాని ఇటువంటి అసత్య ప్రేలాపనలు ప్రజాస్వామిక వ్యవస్థ పట్ల విశ్వాసాన్నే వమ్ము చేస్తాయి.

అసలు ముఖ్యమంత్రికి ప్రజాస్వామ్యంపై విశ్వాసం వుందా అన్నది పెద్ద సందేహం. రెండు రోజుల క్రితం ఒక సభలో మాట్లాడుతూ - రాష్ట్రంలో ప్రతిపక్షం అనేదే లేకుండా పోతే ఎంతో బాగుంటుంది అని వ్యాఖ్యానించారాయన; అందుకోసం మొత్తం అన్ని సీట్లలో తెలుగుదేశం పార్టీని గెల్పించండి అని కోరారు. ప్రతి పక్షం లేకుండా పోవడం అంటే - నియంతృత్వం అన్నమాట. తనను తాను ఒక నియంతగా వూహించుకొనే మానసిక వైకల్యం కల్గుతున్నట్లుందా యనకు. అది చాలా ప్రమాదకరమైన జబ్బు. ముప్పయ్యేళ్ల క్రితం ఇందిరమ్మ సైతం ఇదే రకం అస్వస్థతకు గురయ్యారు. ఎమర్జెన్సీ రూపంలో దాని దుష్ఫలితం దేశం అనుభవించింది. ఇప్పుడు చంద్రబాబుకూ అదే సంధి ప్రేలాపన కల్గుతున్నది. దీనికి విరుగుడు - ఎన్నికలు మాత్రమే! ప్రతిపక్షం పట్ల చికాకుకు కారణం, విమర్శలను సహించలేని అసహనం. తప్పులను ఎత్తి చూపితే తట్టుకోలేని అహంకారం. అధికార మదం తలకెక్కిన వారికే అవి సంక్రమిస్తాయి. అధికారపు మత్తు తలకెక్కి, తలతిక్క మాటలు మాట్లాడుతున్న నేతలకు గుణపాఠం చెప్పవలసింది, చెప్పగలిగింది ప్రజలే! అందుకు ఎంతో దూరం లేకపోవడం - కొంత ఉపశమనం!

జిమ్మిక్కులు

తేది: 19-2-1954

పేజీలు:8 వెల: 0-2-0

నెల్లూరు ముచ్చట్లు

సైకిల్ ట్యూబులో సారాయి

16తేది నెల్లూరు కపాడిపాళెం పాత నేరస్తుడు పోట్లూరి అర్జున్ప సైకిలు ట్యూబులో సారాయి పోసికొని, ఆ ట్యూబును మెడ వద్ద నుండి నడుం వరకు చుట్టుకొని, దానిపై చొక్కా తగిలించుకొని వస్తుండగా నెల్లూరు టౌన్ శ్రీనివాసనగర్ వద్ద ఎస్.గోపాలరావు అనే హెడ్‌కానిస్టేబుల్, శ్రీరాములు అనే కానిస్టేబుల్ అర్జున్పను పట్టుకొని అరెస్ట్ చేసి టౌన్ స్టేషన్‌కు తీసుకొని వెళ్లారు. 17తేది నెల్లూరు సబ్ మేజిస్ట్రేటు కోర్టులో హాజరుపెట్టగా రిమాండులో వుంచ బడినాడు.

పట్టపగలు దారిదోపిడి

18తేది కోవూరు తాలూకా తలమంచి కో ఆపరేటివ్ స్టోరు సెక్రటరీ చల్లా మాలకొండయ్య వారి ప్రెసిడెంటున్నా రు.1064లు బ్యాంకులో కట్టుటకు తీసుకొని వస్తుండికారు. తడయం రైలు దిగి అక్కడున్న కాఫీ హోటలుకు వెళ్లి బండిలో వున్న డబ్బును తీయిస్తుండగా ఎవరో గమనించి మాటినారట.

వారిరువురు ఆ రోజు ఉదయం 11 గంటలప్పుడు సుబేదారుపేట మీదుగా వస్తుండగా ఎవరో ఇద్దరు సైకిల్ మీద వచ్చి వారిని దాడిచేసి

50 ఏళ్ల క్రితం

పత్రాలోసినారని, డబ్బు వుంచుకొన్న మాలకొండయ్య గొంతు పిసికి అతని బండిలో వున్న రు.1064లు తీసికొని సైకిళ్లు వేసికొని పారిపొయ్యారని, ఈ విషయం కొందరు చూస్తూ కూడా పూరకయుండినారని తెలుస్తున్నది. క్రైం స్టేషన్ పోలీసు శ్రద్ధగా విచారణ సాగిస్తున్నారు. ఇంత వరకు అపహరింపబడిన డబ్బును గురించిగాని, పట్టపగలు దారిదోపిడి చేసిన వారిని గురించిగాని ఆచూకీ దొరకలేదని తెలుస్తున్నది.

దారి దోపిడికి గురయిన వారు కమ్యూనిస్టులని తెలుస్తున్నది. 'పాడిపాళెం సెంటరులో కమ్యూనిస్టు పార్టీ ఆఫీసు పెట్టుకొని, దారి దోపిడి దొంగలు, బోగి దొంగల సహకార స్వీహాలను ఆభ్యర్థించినందుకు ఈ ప్రతిఫలం గాబ్రేడ్లకి దక్కింది. కాలవైపరీత్యం.

బస్సు ప్రమాదాలు

16తేది వజీరియా మోటారు సర్వీసుకు చెందిన ఎండిఎల్ నెం.711 గల బ్రాహ్మణక్రాక - నెల్లూరు టపాలు బస్సు టపాతోపు గేటు ఎదురుగా ప్రమాదానికి గురైంది. అక్కడ రోడ్డులో పడమట వైపు అయిదారు రెండెడ్ల వడ్లబండ్లు విప్పివేసి యుండినారని, ఎద్దులు రోడ్డు మధ్యలో మేత మేస్తుండినదని, వాటిని తప్పించుకొని బస్సు పోతుండగా బస్సుకు ఎదురుగా ఒక సైకిలు వస్తుండినవని, సైకిలును ప్రమాదాన్నుండి తప్పించుటకు డ్రైవరు ప్రయత్నించబోగా రోడ్డు తూర్పు వైపునకు బస్సు బారి పడిపోయిందని, దేవుని కృప వల్ల ఎవ్వరికీ ప్రాణప్రాయం సంభవించ లేదని, నలుగురైదుగురికి మాత్రం స్వల్ప గాయాలు తగిలినవని, అందులో బొన్నాకోటయ్య గారొకరని

తొరవ 10పేజీలో

బాబు గారు ఏం ఒరగబెట్టారో?

రాజకీయ పార్టీలు అందలా లెక్కిందే తడవుగా దేశ ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేదని కఠిన నిర్ణయాలు తీసుకోవాలని చావు కబుర్లు చల్లగా చెబుతున్నాయి. మన రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు సేవకుడి మాదిరి వ్యవహరిస్తున్నది. వారి ఆదేశాను సారమే మద్య నిషేధం ఎత్తివేత, రైతులకిచ్చే సబ్సిడీలను రద్దు చేశారు. ఉద్యోగ నియామకాలపై నిషేధం విధించడం, వున్న వుద్యోగాలు ఊడగొట్టి వేలాది మందిని బజారు పాలు చేయడం, అంగన్‌వాడి కార్యకర్తలకు జీతాలు ఇవ్వక పోవడం వంటివి ప్రజావ్యతిరేక నిర్ణయాలు. ఇవన్నీ ఒక ఎత్తయితే విద్యుత్ ఛార్జీలను ఇప్పటికి ఏడు సార్లు పెంచడం మరోఎత్తు. 70శాతం ప్రజల జీవనాధారమైన వ్యవసాయాన్ని దుంప నాశనం చేసి రైతులు, వ్యవసాయ కార్మికులు దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యలకు పాల్పడే దుస్థితి కల్పించడం దారుణం. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రపంచంలో భారతదేశాన్ని జగజ్జేయమానంగా వెలిగిపోయేటట్లు చేశారట. ఈ వెలుగు దేశాన్ని తగలపెడుతుంతగా వచ్చిన వెలుగే కాని ప్రగతికి సంబంధించిన వెలుగు కాదని గ్రహించలేని అమాయకులు కాదు ప్రజలు.

నాయుడుపేట ఎస్.రాఘవయ్య

మంచి వారికి టొక్కెట్లివ్వండి

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 56 ఏళ్లు దాటింది. దేశం వెలిగి పోతుందని బిజెపి నాయకులు ప్రకటిస్తున్నా బయట, బలహీన వర్గాల ప్రజల జీవితాల్లో దారిద్ర్యం తాండవిస్తూనే వుంది. పూర్వపు రోజుల్లో నాయకుల వద్దకే ప్రజలు వెళ్లి తమ నాయకుడిగా వుండమనే వారు. ఇప్పటి నాయకులు ఒకసారి ఏదో విధంగా గెలిస్తే తరతరాలకు సరిపోను సంపాదించుకోవచ్చనే అభిప్రాయంతో రాజకీయాల్లోకి వస్తున్నారు. రాజకీయ పార్టీలు మంచి వారికి టొక్కెట్లు ఇస్తే దేశం బాగుపడుతుంది. అక్రమంగా సంపాదించిన వాళ్లు, ఫ్యాక్షనిస్టులు, హీన చరిత్రలు కల్గిన వారికి టొక్కెట్లు ఇస్తే దేశం చాలా నష్టపోవాల్సి వస్తుంది. నేరచరిత్ర కల్గిన వారిని చట్ట సభలకు దూరంగా వుంచాలని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంగా

జనవాణి

చెప్పింది.అయితే రాజకీయ పార్టీలు ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోవడం లేదు.


నెల్లూరు వీ.అరుణకుమారి

సిగ్గులేని అమెరికా


ఇరాక్‌లో దారుణ మారణహోమానికి పాల్పడిన అమెరికా దురాక్రమణ సేనలు నేటికి అక్కడ నుంచి వైదొలగక పోవడంతో ఇరాక్ ప్రజల పరిస్థితి దారుణంగా తయారయ్యింది. ప్రమాదకర ఆయుధాలను వెలికి తీసిన వెంటనే ఒక్క క్షణం కూడా ఇరాక్‌లో వుండేది లేదని ప్రకటించిన అమెరికా, ఇరాక్‌లో అటువంటివి లేకపోయినా కుంటిసాకులతో ఇంకా అక్కడే తిష్టవేసి వుంది. అంతర్జాతీయ సమాజం ఎంతగా నిరసిస్తున్నా దానికి చీమకుట్టినట్టయినా లేదు. మరోవైపు ఇరాక్‌లో సంకీర్ణ సేనలు సాగిస్తున్న అరాచకం, మానవహక్కుల ఉల్లంఘనకు అంతేలేకుండా పోయింది. దీంతో సద్దాం నిరంకుశ పాలననైనా భరించవచ్చు కాని, అమెరికా సేనల దాష్టీకం ఇక ఒక్క క్షణం కూడా భరించలేమని ఎక్కడి జనం అక్కడ తిరగబడుతున్నారు. నిరుద్యోగం, సామాన్యుల కడగండ్లు, అమెరికా దాష్టీకాలతో అక్కడ

తొరవ 10పేజీలో

అతిరథ మహారథులకు స్వాగతం!




బుచ్చిరెడ్డిపాళెంలో 21తేది జరగనున్న
జిల్లా యువజన కాంగ్రెస్ సదస్సుకు విచ్చేయుచున్న
రాష్ట్ర అతిరథ మహారథులకు స్వాగతం! సుస్వాగతం!!



మోర్ల భరతీకుమారి
బుచ్చి మండల
యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు

సభ
తేది 21-2-2004
సమయం
ఉ॥ 10గం.ల నుండి
2గం.ల వరకు

పెనుమళ్ల
రాజశేఖరిరెడ్డి
కాంగ్రెస్ నాయకులు



కందుకూరి
యానాదిరెడ్డి
కాంగ్రెస్ నాయకులు

నెల్లూరు సంగతులు

మెక్లిన్స్‌లో డర్టీ అకౌంట్స్

140ఏళ్ల ఘనచరిత్రగల నెల్లూరు రీడింగ్ రూమ్, మెక్లిన్స్ లైబ్రరీ సంస్థ నిర్వాహకులు, సభ్యులు 15తేది చొక్కాలు పట్టుకొని వీధుల్లో పడ్డారు. పట్టణంలోని పెద్ద మనుషులు సభ్యులుగా వుంతే ఈ సంస్థ దుస్థితికి అనేక కారణాలున్నాయి. మెట్టా చంద్రశేఖరరెడ్డి పాలకవర్గ అధ్యక్షునిగా 12ఏళ్ల క్రితం బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి జనరల్ బాడీ మీటింగ్‌లు, ఎన్నికలు, క్లబ్ లెక్కా, పక్కా సమర్పణ లేకుండా పోయింది. క్లబ్ సభ్యుల కథనం ప్రకారం పేకాట, గెస్ట్ ఫీజులతో క్లబ్‌కు సరాసరిన

చొక్కాలు పట్టుకొని వీధిలెక్కారు

రోజుకు 10వేలు ఆదాయం వస్తుంది. నెలకు ఈ మొత్తం మూడు లక్షలవుతుంది. సభ్యత్వాల ద్వారా 6వేలు వస్తాయి. స్టేడియంలో ఆడుకొనేందుకిచ్చిన గెస్ట్‌ల వల్ల ఎడువేలు, ఆడిన పేకలు అమ్మకం ద్వారా నెలకు 30 వేలు వస్తాయి. ఈ లెక్కన క్లబ్ ఆదాయం నెలకు 3,43,000. 12ఏళ్లకు మొత్తం హెచ్చిస్తే రమారమి 5కోట్లు. గత ఏడాదిగా క్లబ్‌లో పోలీసులు పేకాట నిషేధించారు. గతంలో వచ్చిన ఆదాయ మంతా ఏం చేశారన్నది సభ్యుల ప్రశ్న. సభ్యులకు నూతన సంవత్సర కానుకగా ఇచ్చే గిఫ్ట్‌ను గత ఆరేళ్లుగా ఇవ్వడం లేదట. క్లబ్ డేను పురస్కరించుకొని జరిగే సాంస్కృతిక కార్యక్రమాలు, పోటీలు లేకుండా పోయాయి. ఒక్కటి లైబ్రరీకి దినపత్రికలు కూడా రాని పరిస్థితి దాపురించింది. ఈ పరిస్థితులపై వివరణ అడిగితే చంద్రశేఖరరెడ్డి సమాధానం చెప్పరని, సభ్యుల ఆవేదన. 1864 సంవత్సరంలో అప్పటి జిల్లా కలెక్టర్ మెక్లిన్స్ నెల్లూరీయులలో విజ్ఞానం పెంపొందింపజేయాలని ఏర్పాటు చేసిన మెక్లిన్స్ రీడింగ్ రూమ్, ఆ తర్వాత పేకాట క్లబ్‌గానే పరిమితమయ్యింది. కోట్ల రూపాయల ఆస్తులున్న సంస్థను నడపడం చేతకాకుంటే నిర్వాహకులు తప్పుకోవడం ఉత్తమం?

నెల్లూరు నేతల నేర చరితలు!

జిల్లాలో నేరచరిత గల నాయకులపై లోక్‌సత్తా చేపట్టిన సర్వేలో పలువురు నాయకుల చరిత్రలు వెలుగులోకి వచ్చాయి. జిల్లాకు చెందిన పలువురు రాజకీయ నాయకులపై సెక్షన్ 302, 307, 506, 324 క్రింద కేసులు నమోదై వున్నాయి. జిల్లా తెలుగు దేశం పార్టి అధ్యక్షుడు ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డిపై చెన్నూరు గ్రామంలో దాడి కేసులు నమోదై వున్నాయి. ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడుపై ఒక పోలీసు అధికారిపై దాడి కేసుతో పాటు, ఆత్మకూరు 'రికో' విద్యుత్ పరిక

తొలవ 11వపేజీలో



నెల్లూరులో వినాయక సినిమాహాల్‌ను పున: ప్రారంభిస్తున్న ఆనం వివేకానందరెడ్డి, ప్రక్కన హాల్ యజమాని కె.సురేంద్రరెడ్డి వున్నారు.

బ్లూమ్స్‌లో సర్కారీ బాసులు

గతంలో పలు మనీ సర్కులేషన్ స్కీములు ప్రజల నెత్తిన కుచ్చు టోపీ పెట్టినా, ప్రజలు ఇంకా వీటి పట్ల ఆకర్షితులవుతున్నారు. దీని మూలంగా కొత్త కొత్త పేర్లతో మళ్లీ ఈ స్కీములు మార్కెట్‌లోకి వస్తున్నాయి. 'బ్లూమ్స్' నెట్ వర్క్స్ పేరిట కొత్త మనీ సర్కులేషన్ స్కీమ్ జిల్లాలో మంచి ఊపు మీద నడుస్తోంది. ఇప్పటికే పలువురు రెవిన్యూ, ఎక్సైజ్, పోలీసు శాఖలో పని చేసే సిబ్బందితోపాటు పత్రికా విలేఖరులు ఈ స్కీమ్‌కు ప్రమోటర్లుగా మారారు. ఈ సంస్థలో 5, 16, 26, 36వేల రూపాయల సభ్యత్వం కట్టి సభ్యులుగా చేరాలి. కట్టే మొత్తాన్ని బట్టి వివిధ హోదాలిస్తారు. సభ్యులుగా చేరిన వారికి విదేశాల్లో తయారైనట్లు లేబుళ్లు వేసిన స్వదేశీ వస్తువులు సబ్బుల నుంచి ఫాస్ట్ ఫుడ్ వరకు యిస్తున్నారు. సౌందర్య సాధనాలు, రక్తపుడ్డి లేహాలు, నపుంసకత్వాన్ని నివారించే గుళికలు, మహిళల మనసు దోచే రకరకాల వస్తువులు బ్లూమ్స్ మెంబర్లకు ఇచ్చే జాబితాలో వున్నాయి. ఒకసారి సభ్యుడిగా చేరిన వ్యక్తి ఎడు మందిని సభ్యులుగా చేర్పిస్తే అతనికి స్టార్ కేటాయించి ఏడు మంది కొన్న వస్తువుల్లో ఐదు శాతం కమీషన్ ఇస్తారు. 21మందిని చేర్పిస్తే 30శాతం, 50మందిని చేర్పిస్తే 50శాతం, 72 మందిని చేర్పిస్తే గోల్డ్ కార్డ్ హోల్డరుగా గుర్తించి కారు ఇస్తామని ప్రచారం చేస్తున్నారు. విజయవాడలో ఈ స్కీమ్ నిర్వాహకుడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ స్కీమ్ పట్ల నెల్లూరీయులు అప్రమత్తంగా వుండాల్సిన అవసరం ఎంతైనా వుంది.

పెట్రోల్, డీజిల్ బంకుల్లో దగా

నెల్లూరు పట్టణంలోని పెట్రోల్, డీజిల్ బంకుల్లో దగా ఎక్కువైంది. నెల నెలా లంచాలు మరిగిన తూనికలు కొలతల శాఖాధికారులు పెట్రోల్ బంకుల వైపు కన్నెత్తి చూడక పోవడంతో వారి ఇష్టారాజ్యమయ్యింది. జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొని వుంది. పట్టణంలో 17పెట్రోల్ బంకులున్నాయి. జిల్లా మొత్తం మీద రోజుకు 4.40లక్షల లీటర్ల డీజిల్, 40వేల లీటర్ల పెట్రోల్ అమ్మకం జరుగుతుంది.

తొలవ 11వపేజీలో

నైట్‌బీట్ - మామూళ్ల రూట్

రాత్రివేళల్లో దొంగతనాలను అరికట్టాల్సిన నైట్‌బీట్ పోలీసులు ఈ పనిలో ఎంత మేరకు సఫలీకృతమౌతున్నారో తెలియదు గానీ, ఈ డ్యూటీ మూలంగా బోరుగా మామూళ్లు దండుకు తిన్నారు. పట్టణంలో నైట్‌బీట్ పోలీసులకు చికెన్ బిరియాని, చికెన్ పకోడా, న్యూడిల్స్ బండ్లు ఆదాయ వనరులుగా తయారయ్యాయి. టౌన్‌లో 44 బ్రాంది షాపులున్నాయి. ఒక్కొక్క బ్రాంది షాపు ఎదురుగా చికెన్ పకోడా బండి, ఒక బిరియాని బండి, మరొక న్యూడిల్స్ బండి లెక్కన వంద బండ్లున్నాయి. ఇవిగాక చిన్న బజారులో టిఫిన్ సెంటర్లు, కూరగాయల మార్కెట్‌లో టిఫిన్ సెంటర్లు రాత్రి 10.30 గంటల తర్వాతే బాగా నడుస్తున్నాయి. పది గంటలకు నైట్‌బీట్‌కు బయలుదేరే ఎఎస్ఐ నేతృత్వంలోని పోలీసు బృందాలు తమ పరిధిలో నడిచే ఈ అంగళ్లవద్ద మామూళ్లు వసూలు చేస్తున్నాయి. ఈ మామూలుగాక బిరియాని, చికెన్ పకోడాలు, న్యూడిల్స్ పొట్లాలు కట్టించుక పోతున్నారు. మామూళ్లు ఇవ్వకుంటే బండ్లను పడదోస్తున్నందున, ఎంతో కొంత సమర్పించుకుంటున్నారు. ఈ బండ్ల మూలంగా ప్రతి రోజూ నైట్‌బీట్ పోలీసులకు రెండు వేలు వసూలవుతుంది. నెలసరి 60వేలు వస్తుంది. నైట్ డ్యూటీ చేసినందుకు ప్రతి నిత్యం బిరియాని, చికెన్ పకోడా, న్యూడిల్స్ ఎందు; మామూళ్ల పసందులో నెలంతా కొనసాగిపోతోంది. చిన్న చితకా వ్యాపారులను పోలీస్ అక్రమ పంజా నుంచి ఎస్పీ రక్షించాలి.

పెన్షన్ మంజూరు చేశారు

పెన్షనర్లకు ఐదు విడతల కరవు భత్యాన్ని మంజూరు చేసినందుకు రాష్ట్ర రిటైర్డ్ వుద్యోగుల సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు జితేంద్రనాథ్‌బాబు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు చెప్పారు. సంఘ నాయకులు నారాయణరెడ్డి, మోహన్‌రెడ్డిలు ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రితో జరిపిన సంప్రదింపుల మూలంగా జనవరి నుంచి రావాల్సిన పూర్తి కరవు భత్యాన్ని వెంటనే మంజూరు చేస్తారన్నారు. పాత బకాయిలను రెండు వార్షిక వాయిదాల్లో ఇచ్చేందుకు ప్రభుత్వం ఒప్పుకొందని బాబు చెబుతున్నారు.

అభినందనలు





ప్రియాంక గాంధీ



మర్రి శశిధర్‌రెడ్డి
మాజీ మంత్రివర్యులు



టి. వెంకట్రావు
రాష్ట్ర యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు



కోదండ్డి విజయకుమార్‌రెడ్డి

విద్యార్థి దశ నుంచి గూడూరు పట్టణంలో,
జిల్లా స్థాయిలో ఎన్ఎస్‌యుఐ మరియు
యూత్ కాంగ్రెస్‌లో పలు పదవులు అలంకరించి
ప్రజా సేవా కార్యక్రమాలలో పాల్గొన్న
మా పంటా శ్రీనివాసులురెడ్డి గారిని
రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (ప్రచార)గా
నియమించిన శుభ తరుణంలో వారికివే
మా హార్దిక శుభాకాంక్షలు



పంటా శ్రీనివాసులురెడ్డి
రాష్ట్ర యువజన కాంగ్రెస్
ప్రధాన కార్యదర్శి (ప్రచార)

గూడూరు యువజన కాంగ్రెస్

కోడూరు యువకుడి చావులో శంకలు, సందేహాలు ఎన్నో!

తోటపల్లి గూడూరు మండలం కోడూరులో 15తేది రాత్రి తుమ్మల మల్లికార్జున్ అనే యువకుడు మృతి చెందాడు. అతడిది గిరిజన కాలనీలో చిన్న పూరి గుడిసె. నిటారుగా నిలబడితే నెత్తి తగిలే ఎత్తులో వుంటుందట - కప్పు. ఆ ఇంట్లో అతడు ఉరి పోసుకొని చనిపోయాడు.

తన భర్తకు ఆత్మహత్య చేసుకొని చనిపోవలసిన అగత్యమేలేదని; గిట్టని

ఎస్సీగారు మనసు పెట్టక తప్పదు!

వారెవరో చంపి, ఉరి దృశ్యం సృష్టించారని అతడి భార్య ఆరోపణ. అక్కడి పరిస్థితులు చూస్తే ఆమె మాట త్రోసిపారేయవలసింది కాదు అన్పిస్తున్నది. మల్లికార్జున్ ఇది వరకు బిజెపిలో చురుకుగా తిరిగేవాడట; అయితే ఇదే గ్రామంలో వుండే మండల బిజెపి అధ్యక్షుడు వి.శ్రీనివాసులురెడ్డితో పేచీ వచ్చి; కాంగ్రెస్ వైపు మళ్లాడట. అప్పటి నుంచి అతడిపై ఎస్సీ అట్రాసిటీ నేరంతో సహా పలు కేసులు పెట్టారు. ఇటీవలనే ఒక గిరిజన యువతిపై అత్యాచారం జరిపినట్లు కేసు నమోదైంది. అయితే డిఎస్పీ స్వయంగా వచ్చి వీటిపై విచారణ జరిపితే - అన్నీ తప్పుడు కేసులు అని రుజువైంది. అంతకు క్రితం అతడిని అరెస్ట్ చేయడానికి పోలీసులు వస్తే - గిరిజనులు వందల సంఖ్యలో గుమికూడి అడ్డం పడ్డారట. ఇంత వివాదాస్పదుడు కాబట్టే - అతడి చావు పట్ల అన్ని సందేహాలు వ్యక్తమౌతున్నాయి. మృతుడి భార్య - స్థానిక బిజెపి నేత శ్రీనివాసులు

తొలి 12వపేజీలో

ప్రాక్టికల్స్ పేరుతో వసూళ్లు

ముచ్చెర్లపాలెం ప్రైవేటు కాలేజీలు అక్రమ సంపాదనలో పోటీలు పడి మరీ వీధులకెక్కుతున్నాయి. మొన్న పరీక్షల ఫీజులు, నిన్న అడ్మిషన్ ఫీజులు, నేడు ప్రాక్టికల్స్ పేరుతో అక్రమ వసూళ్లలో నిమగ్నమయ్యాయి. ఇంటర్ మీడియేట్ ప్రాక్టికల్స్ జిల్లా వ్యాప్తంగా ఈ నెల 16 నుంచి ప్రారంభమయ్యాయి. దీన్ని అడ్డం పెట్టుకొని బుచ్చిలో మూడు ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు ఒక్కొక్క విద్యార్థి వద్ద నుంచి 600 రూపాయలు వసూలు చేసినట్లు తెలిసింది. బుచ్చి కాలేజీలలో దాదాపు 400 మంది విద్యార్థులు ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్నారు. వీరందరికి ప్రాక్టికల్స్‌లో అదనంగా మార్కులు వేయిస్తామంటూ దాదాపు రెండు లక్షల దాకా అక్రమంగా వసూలు చేశారు. ప్రైవేట్ కళాశాలల యజమాన్యాలు సైతం ప్రాక్టికల్స్ కోసం వచ్చే ఎగ్జామినర్లకు ఒక్కొక్కరికి పది వేలు లెక్కన యిస్తున్నామని బహిరంగంగా చెబుతున్నాయి. బుచ్చిలో ప్రభుత్వ గుర్తింపు ఉన్న కళాశాలకంటే గుర్తింపులేనివి ఎక్కువగా వున్నాయి. గుర్తింపులేని కళాశాలల దగ్గర ప్రాక్టికల్స్‌కు అవసరమయ్యే పరికరాలు ఉండవు. పరికరాలుండి విద్యార్థుల చేత ప్రాక్టికల్స్ చేయించివుంటే ఈ పరిస్థితి వచ్చేది కాదు. అలాగని గుర్తింపులేని కళాశాలలు జిల్లాలో భారీ స్థాయిలో ఉన్నాయి. వాటి మీద చర్య తీసుకొనే దమ్ము, ధైర్యం జిల్లా యంత్రాంగానికి లేదు. ఈ విధంగా బుచ్చిలోనేగాక జిల్లా స్థాయిలో విద్యార్థుల దగ్గర నుంచి వసూలు చేసే అక్రమ సంపాదన లక్షల రూపాయలకు చేరింది. జిల్లా అధికారులు మాత్రం భయ్యాదు చేస్తే చర్యలు తీసుకోం టామంటున్నారు. సోమవారం నాడు విద్యా శాఖలోని ఒక అధికారి బుచ్చి వచ్చి ఒక్క గంటలో తనిఖీల పేరుతో 50వేలు జేబులో పెట్టుకొని పోయాడు.

బుచ్చి కాలేజీల్లో ఆగడాలు

బుచ్చి కాలేజీల్లో అక్రమంగా వసూలు చేసిన సొమ్ముకి గ్యారంటీ లేదు. మార్కులైనా వేయిస్తారా అంటే అది గ్యారంటీ లేదు. విద్యార్థులలోనూ, వారి తల్లిదండ్రులలోనూ మార్పు రావంత వరకు అక్రమ వసూళ్లు కొనసాగుతూనే వుంటాయి.


బుచ్చిలో మంత్రి ఎన్నికల ప్రలోభాలు

ఎన్నికల నోటిఫికేషన్ జారీకి గడువు దగ్గర పడేకొద్ది తెలుగు మంత్రులలో ఆరాటం పెరిగిపోతూంది. ఉన్నవీ, లేనివి; మంజూరు వచ్చినవి, వస్తాయని అనుకున్నవి కార్యక్రమాలు పుట్టించి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలతో

తొలి 8వపేజీలో

ఎవరీ దళారి విలేఖరి

గూడూరు పోలీస్‌స్టేషన్లలో దళారి రాజ్యం నడుస్తోంది. దళారీగా ఒక దినపత్రిక విలేఖరి వ్యవహరిస్తుండడం విశేషం. నానా చండాలపు కేసులైనా ఈయనగారు రంగ ప్రవేశం చేసి పెద్ద మొత్తాలు తీసుకొని వాటిని పరిష్కరించేస్తున్నారు. పోలీసులకు తాను తీసుకొన్న మొత్తంలో భాగాలు పంచుతున్నట్లు తెలిసింది. గతంలో ఇక్కడ ఎస్సైగా పని చేసి ఇప్పుడు ఎఎస్పీగా వున్న జనార్దన్ పేరు వాడుకొంటూ ఇతను పోలీసులను బెదిరిస్తున్నట్లు తెలిసింది. ఇటీవల వన్‌టౌన్ పోలీసులు ముగ్గురు వ్యభిచారులను అరెస్ట్ చేయగా, ఇద్దర్ని పెద్దమొత్తం తీసుకొని ఈ దళారి విడిపించాడు. ప్రజలను మోసం చేసిన చైన్ లింక్ స్కీమ్ నిర్వాహకులను ఈ దళారే పోలీసుల బారి నుంచి రక్షించినట్లు తెలిసింది. బ్లూ ఫిలిమ్ పార్లర్లు అయిన గూడూరు ఇంటర్‌నెట్ సెంటర్లపై ఇటీవల పోలీసులు దాడిచేశారు. ఇక్కడ స్వాధీనం చేసుకొన్న కొత్త కంప్యూటర్లకు బదులు కోర్టులో పాతది ప్రవేశపెట్టమని ఈ దళారి సిఐకు సలహా యిచ్చినట్లు తెలిసింది. ఒకటి, రెండు కేసుల విషయంలో దళారికి ఎఎస్పీ సహకరించడం మూలంగా ఇతను పెట్రేగి పోతున్నట్లు గూడూరు పోలీసులే చెబుతున్నారు. ఇతని దూకుడికి పోలీసు ఉన్నతాధికారులు కళ్లెం వేయాల్సి వుంది.



శుభాకాంక్షలు

మాకు అత్యంత ఆప్తులు, శ్రేయోభిలాషి

శ్రీ నెల్లూరు డోలేంద్ర ప్రసాద్ గారు

కేంద్ర చలన చిత్రాల సెన్సార్ బోర్డు సభ్యులుగా

నియమితులైనందుకు సంతోషిస్తూ వారికి

మా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నాము.

SINCE 25 YEARS

MOHAN ARCHITECTS PVT. LTD.,


ARCHITECTS & ENGINEERS PROJECT MANAGEMENTS

HYDERABAD : 98497 75566, 56527497

CHENNAI : NO.41, III East Street, Kamaraj Nagar, Thiruvanmiyur,

Chennai - 600 041. Ph: 2442 0202, 2441 7090,

Fax: 2491 0659, E-mail : mohan_associates@yahoo.com



Your Friend

B. MOHAN REDDY, C.M.D.

వెల్కమ్ టు నెల్లూరు

జనార్దనరెడ్డి జన్మదినోత్సవం

మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు, లోక్‌సభ సభ్యుడు నేదురుమల్లి జనార్దనరెడ్డి 69వ జన్మదినోత్సవం ఈ రోజు (20తేది) వేడుకగా జరిగింది. ప్రభాతవేళనే తిరుమల వెళ్లి, వెంకటేశ్వరస్వామికి సుప్రభాత సేవ చేసి, తెల్లారే సమయానికి వాకాడు చేరుకున్నారు. అక్కడా జన సందోహాన్ని చూడాల్సిందే కాని, మాటల్లో చెప్పలేము. పూల మాలలు, పాదాభివందనాలు, కేకులు, బొకేలతో ఇల్లు నిండిపోయింది. నెల్లూరుతోపాటు - ఒంగోలు, గుంటూరు జిల్లాల నుంచి కూడా కార్లు వేసుకొని మరీ వచ్చారు - కాంగ్రెస్‌వాదులు. ఒకేసారి అన్ని శుభాకాంక్షలు - జడివాన వలె పైన బడేసరికి తల్లడిల్లిపోయారు - జనార్దనరెడ్డి గారు. నిజం చెప్పాలంటే ఉన్నట్లుండి బర్త్‌డే గ్రీటింగ్స్ తాకిడి ఇంతగా పెరగడానికి కారణం - అసెంబ్లీ టిక్కెట్ల ఆశ!

సూళ్లూరుపేట కాంగ్రెస్ నేత, కాంట్రాక్టర్ వాకాటి నారాయణరెడ్డి ఏకంగా 69కిలోల స్పెషల్ కేక్ తయారు చేయించి, తెప్పించారు. ఏడడుగుల పొడుగు, ఐదడుగుల వెడల్పు కల్గిన ఈ కేకును మద్రాసు నుంచి లారీలో తరలించారు. అయితే నారాయణరెడ్డిది పూర్తిగా వ్యక్తిగత అభిమానం; రాజకీయ ఆశలు, ఆలోచనలు లేని ఆత్మీయతాను బంధం!

69మందితో రక్తదాన శిబిరం

జనార్దనరెడ్డి 69వ పుట్టిన రోజు సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ ఇందిరాభవన్‌లో రక్తదాన శిబిరం నిర్వహించింది. రెడ్‌క్రాస్ డాక్టర్ల పర్యవేక్షణలో 69మంది కాంగ్రెస్ యువకులు రక్తదానం చేశారు. మైనార్టీ సెల్ ఛైర్మన్ ఎస్.ఎ.ఎమ్. హుసేనీ ఈ కార్యక్రమం నిర్వహించారు. సయ్యద్ బాషా మొహిద్దీన్, షేక్ ఖాజామొహిద్దీన్, బిఎస్‌కె. రఫి, ఎఎస్‌పేట మండల మైనార్టీ విభాగం అధ్యక్షుడు ఫయాజ్, షేక్ ఆసిఫ్ తదితరులు రక్తదానం చేశారు.

చీఫ్ జస్టిస్

రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేందర్ గుప్త 14, 15తేదులలో నెల్లూరులో పర్యటించారు. సూళ్లూరుపేట చెంగాళమ్మ దీవనలతో నెల్లూరు జిల్లాలో అడుగుపెట్టిన ఆయన చాలా కార్యక్రమాలలో పాల్గొన్నారు. నెల్లూరు టౌన్‌లో ఫాస్ట్‌ట్రాక్ కోర్టు భవనాల ప్రారంభం; జిల్లా కోర్టు నుంచి జిల్లా జైలుకు వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం - అందులో ప్రధానమైనది. హైకోర్టు జడ్జి శ్రీ వి.ఈశ్వరయ్య, జిల్లా జడ్జి జె.శ్యామ్‌సుందరరావు ఆయన వెంట వున్నారు.

రంగడి గుడి రోడ్డు మరీ అంత నాసిరకమా?

సంతపేట నుండి రంగనాథస్వామి గుడి వరకు వేస్తున్న సిమెంట్ రోడ్డు చూస్తే కడుపు రగులక పోతున్నది. పేరుకి అది సిమెంట్ రోడ్డు - వేస్తున్నది పూర్తిగా ఇసుకతో! కంకర కూడా - గట్టిగా పట్టుకొంటే పిండి అయిపోయేంత నాసిరకం! ఆ కాంట్రాక్టరెవరో కాని వేసినంత సేపు కూడా నిల్చోబట్టు లేదది! మన మునిసిపల్ అధికార్లు కమీషన్‌ల దండకం వరకే తమ డ్యూటీ అనుకొనే నీచ జాతికి చెందిన వారు. అందువల్లే ఆ రోడ్డు అంత అధ్వాన్నంగా వేస్తున్నా పట్టించుకోవడం లేదు. స్థానికులకు మాత్రం కడుపు రగులుక పోతున్నది; కళ్ల ముందు జరుగుతున్న దుర్మార్గాన్ని చూడలేక పోతున్నారు - వారు.

రంగడి తేరు తిరగవలసిన రోడ్డు ఇది; దీన్ని ఇంత నాసిరకంగా వేయడం అన్యాయం. కలెక్టర్ గారైనా ఒకసారి అటువెళ్లి చూసి, సరిదిద్దకూడదా?

నెహ్రూ యువకేంద్రంలో కల్పం శేఖర్‌బాబు

నెల్లూరు మూలపేటకు చెందిన కల్పం శేఖర్‌బాబును నెహ్రూ యువకేంద్రం



సలహా సంఘం సభ్యుడిగా నియమించారు. శేఖర్‌బాబు పదవీకాలం ఎబివిపి



రాష్ట్ర సహకార హౌసింగ్ సొసైటీస్ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన నెల్లూరీయుడు కె.బాలచంద్రారెడ్డిని అభినందిస్తున్న ఆ సంస్థ అధ్యక్షుడు కె.రఘునాథరావు.

కార్యకర్త; వెంకయ్య నాయుడికి భక్తుడు. ర్యాడికల్స్ సంస్థలకు వ్యతిరేకంగా ఎబివిపి నడిపిన ఉద్యమాలలో పాలు పంచుకొని, రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందాడు.

శేఖర్‌బాబుకు మా అభినందనలు!

ఎసిబి వార్తలో పొరపాటు!

నెల్లూరు ఎసిబి విభాగంలో గోల్మాల్ తతంగాలపై గతవారం ప్రచురించిన వార్తలో పెద్ద పొరపాటు దొర్లింది. అక్కడ తప్పుడు పనులు చేస్తున్న ఇన్స్‌పెక్టర్లు, కానిస్టేబిళ్ల జాబితాలో పొరపాటున ఇన్స్‌పెక్టర్ వెంకటరామిరెడ్డి పేరు చేరింది. అది కేవలం వార్తా దోషమే తప్ప, ఆయన దోషి కాదు.

ఎసి స్టేడియంకు 65లక్షల నిధి

రామపాదం సోకితే రాయి కూడా ఆడదైనట్లు - బిజెపి అధ్యక్షుడు ఎం.వెంకయ్యనాయుడు కళ్లు పడితే ఎంతటి శిథిల సంస్థకైనా జీవం వచ్చేస్తుంది. నెల్లూరు ఎసి స్టేడియంకు పట్టిందా అదృష్టం ఇప్పుడు. ఒకేసారి 65లక్షల రూపాయలు మంజూరు చేయించారు. దీనితో ఒక ఇండోర్ స్టేడియం, ఒక ఔట్‌డోర్ స్టేడియం, ప్లే ఫీల్డ్‌లు నిర్మిస్తారట. కేంద్ర క్రీడల మంత్రి విజయ్‌గోయల్ ఈ పనులకు 14తేది శంకుస్థాపన చేశారు.

యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కిరణ్

నెల్లూరీయుడు జె.కిరణ్‌కుమార్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమితుడయ్యాడు. కిరణ్ కుమార్, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి బెటాలియన్‌లో సభ్యుడు. విద్యుత్, ఇంటి పన్నుల పెంపక వ్యతిరేక ఉద్యమంలో పని చేసిన గట్టి కార్యకర్త.

నెల్లూరులో ఆక్వా ప్లాట్ ఫారం

ఆక్వా సాగు అభివృద్ధికి రైతులు సమిష్టిగా నెల్లూరులో ఆక్వా ప్లాట్ ఫారం సెంటర్‌ను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనంతరాము సూచించారు. 17తేది భవానీ హోటల్‌లో జరిగిన ఆక్వా రైతుల సదస్సులో మాట్లాడుతూ జిల్లాలో ఆరు ఫిష్ ల్యాండింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలో ఆక్వా కల్చర్ ఎక్కువగా సాగవుతున్న పూడిపర్తి నుండి 6కిలోమీటర్లు సాగే రోడ్డును కోటి రూపాయలు వెచ్చించి నిర్మిస్తున్నామన్నారు. ఆక్వా కల్చర్ సీడ్స్‌లో క్వాలిటీ, కెమికల్ వాడకంలో పూర్తి అవగాహన కలిగి రొయ్యల పెంపకం చేసి అధిక ఉత్పత్తులు సాధించాలన్నారు. రాష్ట్ర మత్స్య శాఖ కమీషనర్ పి.కృష్ణయ్య మాట్లాడుతూ ఆక్వా సాగులో నెల్లూరు జిల్లా, దేశంలోనే ప్రత్యేక స్థానం పొందిందన్నారు. ఆక్వా సాగులో తెల్ల మచ్చ వ్యాధి, వైరస్ వల్ల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోతోందని, దీన్ని నివారించేందుకు ఆక్వాలో కెమికల్స్ వాడకంపై మంచి శిక్షణ పొందాలన్నారు. రాష్ట్ర రొయ్యల రైతు సంఘం అధ్యక్షులు దువ్వూరు రాధాకృష్ణారెడ్డి, జిల్లా హేచరీస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, మత్స్య శాఖ జెడి నరసింహారావు, మత్స్య శాఖ ఎడి గోవిందయ్య తదితరులు పాల్గొన్నారు.

సణుగుడు

2వ పేజీ కొరవ

అపకారమూ లేదు. అయినా సరే - అసూయ, ద్వేషం వాటంతట అవి కల్గుతున్నాయి! చంద్రమోహన్‌రెడ్డి స్థానంలో ఎవరున్నా - 11సీట్లకూ టిక్కెట్ల ఎంపిక ప్రక్రియ తమ చేతుల మీదుగా జరుగుతుందనే భ్రమ కల్పించేవారు. కాని ఇప్పుడు తన సీటు తాను ఎంపిక చేసుకొనే స్వేచ్ఛ అయినా వుందా అన్న సందేహం కల్గుతున్నది - ఆయన పరిస్థితి చూస్తుంటే!

In the Court of the Prl. Senior Civil Judge:: Nellore

E.P.No: 105/2003
S.C.No:90/1995

Pinakini Grameena Bank, S.A. Branch, rep. by its Branch Manager, Nellore... D.Hr

Vs

N. Madhan Mohan Reddy... J.Dr's

To

Nellore Madhan Mohan Reddy S/o. Subba Rami Reddy, 26/419, Postal Colony, 5th Cross Road, Nellore.

పై నెంబరుగల డిహెచ్.ఆర్. మీ మీద డిక్రీ బాకీ మొత్తం రాబట్టుకొనుటకు పై కోర్టులో E.P. దాఖలు చేసియున్నారు. సదరు E.Pలో మీకు Rule 22 Notice నిమిత్తం తే09.03.2004వతి వాయిదా వేసి యున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10-30గంటలకు మీరు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపు కోవలసినది. లేయెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

R. Satyanarayana, B.Sc., B.L.,
Y. Muralidhar Reddy, B.Sc., B.L.,
Advocates for the D.Hr., Nellore

కృతజ్ఞతలు



శ్రీ ఆనం వివేకానందరెడ్డి మాజీ ఎమ్మెల్యే నెల్లూరు
శ్రీ ఆనం రామనారాయణరెడ్డి మాజీ ఎమ్మెల్యే రాపూరు
శ్రీ ఆనం జయకుమార్‌రెడ్డి
శ్రీ ఆనం విజయకుమార్‌రెడ్డి

తే18.2.2004ది నెల్లూరులో జరిగిన "వినాయక సినిమా హాల్"
పునఃప్రారంభోత్సవానికి విచ్చేసిన
శ్రీ ఆనం వివేకానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, నెల్లూరు
శ్రీ ఆనం రామనారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, రాపూరు
శ్రీ ఆనం జయకుమార్‌రెడ్డి,
శ్రీ ఆనం విజయకుమారెడ్డి గార్లకు
మరియు ఆశీర్వదించిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు
మా హృదయ పూర్వక కృతజ్ఞతలు.

హాల్ ప్రారంభోత్సవం సందర్భంగా నటసార్వ భౌమ పద్మశ్రీ డా॥ ఎన్.టి. రామారావు గారు నటించిన "లక్ష్మీ కటాక్షం" చిత్రం ప్రదర్శించబడుచున్నది. మా ప్రేక్షకాభిమానులు విచ్చేసి మమ్ములను ఆదరించవలసినదిగా కోరుచున్నాము.



ప్రొప్రైటర్: కొమ్మిరెడ్డి నరేంద్రరెడ్డి

చంద్రమాయ

మొదటి పేజీ కొరవ

పేరు. మర్యాద వున్నమాట నిజమే కాని - ఆంధ్రప్రదేశ్ వరకు చూస్తే దాని సర్కులేషన్ సైతం చాలా పరిమితం. ఈనాడు దినపత్రికలో సగంవంతు కూడా వుంటదు.

చంద్రబాబుకి, వారికి ఏదో లోపాయికారీ ఒప్పందం వుందని వినికిడి. ఆ మధ్య వారాయనకు ఉత్తమ ముఖ్యమంత్రి అవార్డు ఇచ్చారు; ఇటీవల ఒక తూతూ మంత్రం ఎన్నికల సర్వే ప్రచురించి. ఆంధ్ర రాష్ట్రంలో చంద్రబాబు ధంకా భజాయించి గెలుస్తాడని ప్రచారం చేశారు. ఈ అవార్డులు, సర్వేలకు - కోటి 65లక్షల అడ్వర్‌టైజ్‌మెంట్ బిల్లుకు ఏమి లింకో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మామూలు రోజులలో చంద్రబాబు ప్రభుత్వం దేశంలోని ఎన్నో పత్రికలకు కోట్లాది రూపాయలు ప్రకటనలిచ్చింది. అయితే ఇది ఎన్నికల సీజను; ఆయనది కేవలం అపద్ధర్మ ప్రభుత్వం. ప్రభుత్వ ఖర్చుతో ఇటు వంటి ప్రచారం చేసుకొనే నైతిక, న్యాయ, చట్టబద్ధమైన హక్కు లేవీ ఇప్పుడాయనకు లేవు. ఇటువంటి దుబారాను, దుర్వినియోగాన్ని ఆపవలసిన బాధ్యత - ఛీఫ్ సెక్రటరీదే! కానీ ఆయన తప్పులో కాలేశాడు. ఇండియా టు డే విజ్ఞప్తిపై సమాచార శాఖ మంత్రి, కమీషనరు కలిసి తనకు పంపిన ఫైలు మీద ప్రశ్నించకుండా సంతకం పెట్టడమే కాదు - అడ్వాన్సుగా 70లక్షల రూపాయల చెక్కు ఇవ్వడానికీ సమ్మతించారాయన. పత్రికల అడ్వర్‌టైజ్‌మెంట్‌లకు అడ్వాన్సు పేమెంట్ పద్ధతి రాష్ట్ర చరిత్రలోనే లేదు.

ఎన్నికల నియమాలు, చట్టం నిబంధనలు, పద్ధతులు మోహన్‌కందాకు ఒకరు నేర్పవలసిన పని లేదు. అందులో ఆయన ఘనాపాటి! అన్నీ తెలిసిన అధికారి, అంత గ్రుడ్డిగా సంతకం పెట్టాడంటే - చంద్రబాబు రింగ్‌మాస్టర్ గిరికి - గిరికిలు తిరిగే బలహీనత క్రిందనే లెక్క అవుతుంది కదా?

రాష్ట్రంలో అసెంబ్లీ, లోక్‌సభలకు కలిపి పోలింగ్ నిర్వహించమని ఎన్నికల కమీషన్‌కు ఆయన వ్రాసిన లేఖ సైతం - ఇటువంటి విమర్శలకు ఆస్కారం కల్పించింది. మొన్న 7తేది పదవీ విరమణ చేసిన సిఇసి లింగ్డో పట్ల చంద్రబాబుకి కొన్ని సందేహాలుండినాయి. తనను ఇరకాటంలో పెడుతూ - అసెంబ్లీకి ముందుగా ఎన్నికలు జరిపించేస్తాడన్న శంకతో సతమతమయ్యాడాయన. ఆయనకు మనశ్శాంతి కల్పించడం కోసమే ఛీఫ్ సెక్రటరీ తనకు మాలిన ధర్మం పాటించి, సిఇసికి లేఖ వ్రాశాడన్నది విమర్శకుల ఆరోపణ.



నెల్లూరు టౌన్‌హాల్‌లో జరిగిన న్యాయవాద వార్షిక క్రీడావేటీల బహుమతి ప్రదానోత్సవ సభలో మాట్లాడుతున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్రగుప్త. వేదికపై జిల్లా జోర్జ్ ఫోలియో జడ్జి జస్టిస్ విశ్వనాథ్ తదితరులున్నారు.

బెజవాడ నేతలు

మొదటి పేజీ కొరవ


కృష్ణ జిల్లాను పార్టీపరంగా ఇంత కాలం నిరాదరించిన ఫలితం ఈ రూపంలో ఎదురౌతున్నదని ఒక అభిప్రాయం. వడ్డే శోభనాద్రీశ్వరరావు వంటి మోహన్ కందా వంటి సీనియర్లు, సిన్సియర్లు ఇటువంటి తప్పటడుగులు వేయడం తప్పు! అందువల్లే ఇన్నేళ్లు లేనిది, ఇప్పుడు అంతగా రచ్చకెక్కవలసి వస్తున్నది. ఇప్పటికైనా ఆయన తాను మృగరాజునే తప్ప, సర్కస్ పులిని కాదని జ్ఞప్తికి తెచ్చుకొని, ప్రవర్తిస్తే గౌరవం.

కాంగ్రెస్ అభ్యర్థులు

2వ పేజీ కొరవ

సుతిమెత్తని, అతిమంచి వ్యక్తికి పార్టీ పగ్గాలు అప్పచెప్పడంతో గుంటూరు మూడు కాళ్ల మీద నడుస్తున్నదని చెప్తున్నారు. శోభనాద్రీశ్వరరావు గారు మాత్రం - పోలీసులు కృతిమించి వ్యవహరించడంతో సభా ప్రాంగణానికి జనం రాలేదని సూత్రీకరించారు. కారణం ఏదైనా రాష్ట్రం మొత్తం మీద పార్టీ పరువు గంగలో కలిసింది. తెలుగుదేశం పతనం ఖరారైందన్న సంకేతంగా ఈ వైఫల్యాన్ని ప్రచారం చేస్తున్నాయి - ప్రతిపక్షాలు. పుండు మీద కారం చల్లినట్లు - ప్రక్కరోజే జరిగిన లాంకో రాజగోపాల్ బల ప్రదర్శన ర్యాలీ విజయవాడ సిటిని స్తంభింపజేసింది. కాంగ్రెస్ కార్యకర్తలు ఉత్సాహంతో తరగలు వేస్తూ; రంగులు పెడుతూ నగర జీవనాన్ని స్తంభింపజేశారు. తమ ర్యాలీ వెలవెల పోయిన వీధులలోని, ప్రక్కరోజు కాంగ్రెస్ ర్యాలీ కళకళ లాడడంతో తెలుగుదేశం నేతలకు ప్రాణం ఉసూరుమన్నది!

వున్నారని తెలుస్తోంది. రెండు నియోజకవర్గాలలో ఈ వలసల ఉధృతి - ఎన్నికలు ఏకపక్షం చేసి స్థాయిలో వుండబోతుందని వూహిస్తున్నారు.



జన్మదిన శుభాకాంక్షలు


మా ప్రియతమ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి, ప్రజాబంధు, నరసారావుపేట ఎమ్మీ

మా పెద్దాయన **శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి గారి**

69వ జన్మదిన శుభ సందర్భంగా
మా హృదయ పూర్వక శుభాకాంక్షలు.



కోడూరు మీరారెడ్డి
శ్రీమతి కోడూరు కల్పలత
ఛైర్‌పర్సన్, గూడూరు మునిసిపాలిటీ



జన్మదిన శుభాకాంక్షలు

నిష్కళంకుడు, నిగర్వి, పేదలపాలిటి పెన్నిధి, మాకు రాజకీయ గురువర్యులు, అత్యంత ఆప్తులు,
జాతీయ సీనియర్ నేత, మాజీ ముఖ్యమంత్రివర్యులు

శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి గారి

69వ జన్మదినోత్సవ శుభసందర్భంగా వారికి ఇవే మా హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

డా॥ బి.రవీంద్రనాథ్‌రెడ్డి
జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు
ఆత్మకూరు మండల రెడ్‌క్రాస్ గౌరవ అధ్యక్షులు
APSRTC NMU గౌరవ అధ్యక్షులు
ఆత్మకూరు

ఒక యింటి ద్వారానికెదురు మరో యింటి ద్వారం అరిష్టం!



ఇందిరాదర్శన్ గ్రామ పాదయాత్రలలో భాగంగా నెల్లూరు రూరల్ మండలం కనుపర్తిపాడు గ్రామంలోని దళిత నివాస ప్రాంతాలలో పర్యటిస్తున్న ఆనం రామనారాయణరెడ్డి.

పి.ఉమామహేశ్వరరావు విజయవాడ

* ఒక యింటి ద్వారానికెదురుగా మరో యింటిద్వారం రావచ్చునా? అపార్టుమెంటులో మాకు అలా వచ్చింది!

ఒక యింటి ద్వారాని కెదురుగా మరో యింటి ద్వారం రావడం అరిష్టం. శత్రుత్వం సంప్రాప్తమౌతుంది. గడప నాభిస్థానానికి ఎదురింటి గడప నాభిస్థానం వస్తే కోర్టు కేసులపాలవుతారు.

వాసు సందేహాలు-సమాధానాలు

ఆచార్య సుబ్రహ్మణ్య మహర్షి

ఫోన్ : 2338159

4వ వీధి, గాయత్రినగర్,

ఎ.కె.నగర్ పోస్టు, నెల్లూరు - 4

డా.కేశవనారాయణ అనంతపురం

* దేవాలయం గోపురం, శిఖరం, ధ్వజస్తంభం నీడలు యింటి మీద పడవచ్చునా?

ఉదయం 9గంటల నుండి సాయంత్రం 3గంటల వరకూ యింటిపై నీడ పడరాదు. అటువంటి స్థలాన్ని, యింటినీ వదలివేయాలి.

కె. వసంతలక్ష్మి అనంతపురం

* యింటి బావిపై నీడలు పడవచ్చునా? ఏ ఏ నీడలు పడరాదు?

గృహం ఈశాన్యంలోని బావిపై చెట్టు, గృహానికి సంబంధించిన నీడలు పడకూడదు.

నైనాల శంకరరెడ్డి నాయుడుపేట

* మా గృహానికి నైరుతి, వాయువ్యాలలో పెచ్చు దొడ్లున్నాయి. పశ్చిమ నైరుతి పెరిగి వుంది పరిష్కారం ఏమిటి?

పరంధామరెడ్డి కేతవరం నుంచి కూడా ఇలాంటి ఉత్తరమే రాశారు. నైరుతి, వాయువ్యం పెచ్చుదొడ్లు ఖాళీగా వుంచకూడదు. లేదా అమ్మివేయాలి. పెరిగిన పశ్చిమ నైరుతిని సరిచేయాలి లేకపోతే ఆర్థికంగా దివాలాతో బాటు మనశ్శాంతి వుండదు. 'యంత్రప్రతిష్ట' చాలా ముఖ్యం. కోట మండలం వల్లవేడులో ఇలాంటి సమస్యే నేను చూశాను.

డా. పెంచలయ్య నెల్లూరు

* వైద్యశాలలకు ఆకర్షణ వాస్తు వల్ల వస్తుందా? లేకుంటే అదృష్టమా చెప్పండి?

వైద్యశాల వాస్తు సక్రమంగా లేకపోతే అతని ఆర్థిక పరిస్థితి విషమిస్తుంది. ఆస్పత్రి బోసిపోవడం మరో సెంటరు పెట్టాల్సి వస్తుంది. ముఖ్యంగా వైద్యశాలల్లో ఉత్తరం వైపు లెట్రిన్స్, వాయువ్య నైరుతుల్లో సెప్టిక్ ట్యాంకులు రాకూడదు అలావస్తే ప్రాక్టీసుగుల్ల - అభివృద్ధి కల్ల!

వి.సుబ్బారాయులుశెట్టినాయుడుపేట

* మావూళ్ళో అంగడిపెట్టి 20 ఏళ్ళయింది. అప్పులు తెవడమేగాని తీర్చలేక పోతున్నాను. పెద్దమ్మాయి పెళ్ళి చేయలేని దౌర్భాగ్యస్థితిలో వున్నాను - నాపై దయతలచండి!

బజారువీధిలోని చాలా అంగళ్ళ 'కుంభక'స్థానంలో వున్నాయి - కొన్ని వాస్తు లోపాలకుగురైనాయి. వీధి మొదల్లోనూ, చివరల్లోనూ మధ్యలో కొన్ని అంగళ్లు అవాస్తు కలిగి వున్నాయి.

యువకుడి చావు

5వ పేజీ కొరవ

ఆగం చేసేస్తున్నారు. సమాచార మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అయితే కత్తెర, తాపీ జేబులోనే పెట్టుకొని తిరుగుతున్నట్లుంది. నిన్న - 19తేది బుచ్చిలో అదే పని చేశాడు. ఒక స్కూలుకు, ఎంఆర్ఓ ఆఫీసు భవనానికి రిబ్బను కత్తిరించారు. అల్లూరు నియోజకవర్గంలో చేయబోయే పనులు అంటూ పెద్ద జాబితా చదివాడు. 85లక్షలతో రెండు ఫిష్ లాండింగ్ సెంటర్లు; కోటి ఇరవై లక్షలతో లైట్‌హౌస్; మరొక కోటితో కాలువల రిపేర్లు; ప్రతి గ్రామంలో మంచినీటికి బోర్లు వగైరా, వగైరాలన్నీ చేయబోతున్నామని చెప్పాడు. ఆదాల ప్రభాకరరెడ్డి పట్టు నుంచి తమ తెలుగుదేశం కార్యకర్తలను విడిపించుకోవడానికి మంత్రి విసురుతున్న ప్రలోభాలివి; ఎన్నికల సమయంలో ఇటువంటి ప్రగల్భాలు పలకక తప్పదు కదా మరి!

గూడూరు శివాలయంలో మహాశివరాత్రి వేడుకలు

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం గూడూరు మూలస్థానేశ్వర స్వామి ఆలయంలో అభిషేకాలు, విశేష పూజలు జరిగాయి. పట్టణ ప్రజలే కాక చుట్టు ప్రక్కల గ్రామాల నుండి భక్తులు వచ్చి మూలస్థానేశ్వరుని దర్శనం చేసుకొన్నారు. ఆలయ ఎండోమెంట్ అధికారి కె.జనార్దనరెడ్డి, ఆలయ నిర్వాహకుడు పోకూరు ఆనందకృష్ణ భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు.

దోపిడీదొంగల్లా గస్తీ పోలీసులు

జిల్లా సరిహద్దు ప్రాంతమైన మర్రిపాడు వద్ద ముంబాయి రోడ్డుపై దోపిడీల నివారణకు ఎస్పీ ఏర్పాటు చేసిన గస్తీ పోలీసులు దోపిడీదొంగల్లా తయారయ్యారు. రోడ్డు మీద వచ్చేపోయే వాహనాలను కుంటి సాకులతో ఆపి దోచుకొంటున్నారు. డిసిపల్లి దాటిన తర్వాత నందవరం వద్ద వాణిజ్య పన్నుల శాఖ చెక్‌పోస్టు వుంది. భద్రతా కారణాల దృష్ట్యా ఇక్కడో కానిస్టేబుల్‌ను నియమించారు. ఈ కానిస్టేబుల్ వాహనాల్లో ఎవరు వెళ్తున్నారు; మారణాయుధాలేమైనా వున్నాయా వంటి విషయాలు పరిశీలించాలి. కానీ డ్యూటీలో వుండే కానిస్టేబుల్ ఇవన్నీ చేయకుండా, గేటు వేసినప్పుడు ఆగిన ప్రతి వాహనం నుంచి 50 రూపాయలు బలవంతంగా వసూలు చేస్తున్నాడు. డబ్బులివ్వని వాహనాన్ని పక్కన నిలబెట్టిస్తున్నాడు. ఈ న్యూసెన్స్ భరించలేక వాహనదారులు పోలీసు అడిగిన మొత్తాన్ని ఇచ్చేస్తున్నారు. రాత్రి 9గంటలు దాటాక మర్రిపాడు పోలీసులు నందవరం చెక్‌పోస్టు నుంచి కుంట వరకు మొబైల్ డ్యూటీ చేస్తారు. వీరు తనిఖీల పేరుతో ప్రతి వాహనాన్ని నిలిపి మామూళ్లు వసూలు చేస్తున్నారు. కడప జిల్లా నుండి మినీ లారీల్లో వచ్చే కూరగాయల వ్యాపారస్తుల నుంచి దౌర్జన్యంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రతి రోజూ నైట్ బీట్ పోలీసులు తనిఖీల పేరుతో తెల్లారే సరికి మూడు నుండి నాలుగు వేలు సంపాదిస్తున్నారు. రాత్రి వేళల్లో ముంబాయి రోడ్డులో దొంగలకంటే పోలీసులను చూసి వాహనదారులు దడుచుకొంటున్నారన్నది నిజం. ఈ పాడు పద్ధతిని ఎస్పీ మాన్పించాల్సి వుంది.

మెట్ట ప్రాంతాల్లో రైతుల పాట్లు

జిల్లాలోని వర్షాభావ పరిస్థితుల మూలంగా మెట్ట ప్రాంతాల్లోని రైతులు పడరాని పాట్లు పడుతున్నారు. ఉదయగిరి, మర్రిపాడు, దుత్తలూరు, వరికుంటపాడు, సీతారాంపురం మండలాల్లో చెరువులన్నీ ఎండిపోయాయి. సెప్టెంబరు నెలలో కురిసిన వర్షాలకు ఈ ప్రాంత రైతులు వరి, పొద్దు తిరుగుడు పూల సాగుతో పాటు వేరుసెనగ పంట పోరు. నవంబరు నెలలో వర్షాలు పడక పోవడంతో మర్రిపాడు మండలం రామానాయుడుపల్లి, రాంపల్లి, నెర్రంపాడు, నందవరం గ్రామాల్లో వందల ఎకరాల్లో వేసిన వరిపైరు పొట్ట దశకు వచ్చి ఎండిపోయింది. దీంతో పంటను పశువులకు వదిలేశారు. పొద్దు తిరుగుడు పంటతో పాటు శనగల విత్తనాలు పోసిన రైతులు నష్టపోయారు. ఈ ప్రాంత రైతులు సేవ్ ది క్రాప్ పథకం క్రింద తమ పంటలను రక్షించమని జిల్లా కలెక్టర్‌ను కలసి అభ్యర్థించినా ప్రయోజనం లేకుండా పోయింది. పంట భీమా పథకం క్రిందైనా తమను ఆర్థికంగా ఆదుకోమని ఈ ప్రాంత రైతులు కోరుతున్నారు.

పెరమన పైపు గొడవ

సంగం మండలం పెరమన గ్రామంలో ఇద్దరు రైతుల మధ్య వివాదం చిలికి చిలికి గాలివానగా మారుతూంది. గంగయ్య అనే రైతు పొలానికి వెళ్లడానికి వీలు లేకుండా రామచంద్రయ్య అనే మరొక రైతు - దారి బిగించేశాడట. దానితో ఆ పొలం మూడేళ్ల నుంచి బీడు పడిపోయింది. ఆ కడుపు మంటతో రామచంద్రయ్య వేసుకొన్న నీళ్ల పైపును గంగయ్య పగలగొట్టేశాడట. దానిపై పోలీసు కేసు పెట్టి, రెండవసారి పైపు వేసుకొంటే - మళ్లీ పగలగొట్టాడట. దానితో ఇద్దరూ వీధినపడ్డారు; కేసులు పెట్టుకొన్నారు. వారిని శాంతింప చేయడానికి పోలీసులు నానా యాతన పడుతున్నారిప్పుడు.

జిమ్మీరైతు

తెలుగు వార పత్రిక

వెంకటరమణ హోటల్ మిద్దెపైన, పాగతోట, నెల్లూరు - 524 001. ఫోన్: 2327354



ఒక చందాతో రెండు లాభాలు!

- ఏడాది పాటు పత్రికా పఠనం
- "పిక్నిక్" లంచ్ బాక్స్ బహుమానం

కేవలం రూ.150లు

జిమ్మీరైతు సంవత్సర చందాగా చెల్లించిన వారికి ఈ మూతసంవత్సర కానుక సమర్పిస్తున్నాము!
(1-12-2003 నుండి 31-3-2004 వరకు మాత్రమే)

చందా చెల్లించిన వెంటనే రశీదు తోపాటు కానుక అడిగి తీసుకోండి. ఇతర ప్రాంతాల నుంచి ఎం.ఓ. లేదా డి.డి (చెక్కులు స్వీకరించబడవు) ద్వారా చందా పంపేవారు మా కార్యాలయానికి స్వయంగా వచ్చి కానుక స్వీకరించాలి. కానుకను పోస్టులో పంపడం సాధ్యం కాదు.



నిజాలకు వార్తా ప్రతిబింబం

నిర్భీతికి నిజీవ సంకేతం!

సినిమా

త్రిషాకి ప్రేమ తృష్ణ

గ్లామర్ పాత్రలు రావడం లేదు

ఆధునిక యువతులంతా తాము సినిమా హీరోయిన్లు కాకుండా పోయామని బాధపడుతుంటే, వర్షం ఫేం హీరోయిన్ త్రిషా మాత్రం తాను కాలిజి లైఫ్ మిస్సయ్యానని తెగ బాధపడుతోంది. చెన్నై యతిరాజ్ కాలేజ్‌లో చదివినప్పటి నా ఫ్రెండ్స్‌లో ఉన్నత చదువుల కోసం ఫారిన్ వెళ్లిన వాళ్లున్నారు. వాళ్లను తలచుకొంటే ఒక్కోసారి మనసంతా

త్రిషా బాధ

అదోలా అయిపోతుంది. ఇక బాయ్ ఫ్రెండ్స్‌ను నిజంగానే మిస్సయ్యాను. ఒకవేళ వాళ్లున్నా తిరగడానికంటూ కొంత సమయం వెచ్చించాలి. ఇప్పుడు నేనున్న బిజీలో అది సాధ్యం కాదు. ఒకరోజు ఇక్కడుంటే, ఇంకో రోజు మరో దేశంలో వుంటాను. నాకు ప్రేమించే అదృష్టం లేదు. లవర్ దొరికే ఛైమ్‌లో దొరుకు తాడులే అని సరిపెట్టుకోవాల్సిందేనంటుంది.

వసంతం ఫేమ్ కళ్యాణికి పెర్ ఫార్మెన్స్‌కు ప్రాధాన్యత ఇచ్చే పాత్రలే వస్తున్నాయి. ఈ విషయమై ఆమె నడిగితే దానికి నీనెలా సమాధానం చెప్పగలను. అది నన్ను తమ తమ చిత్రాల్లో ఎంపిక చేసుకొనే వారినడగాలి. నన్ను చెప్పమంటే మాత్రం బహుశ నా `బాడీ లాంగ్వేజ్'కు అలాంటివి నప్పవేమోనని చెప్పాల్సి వుంటుందంది.వ్యక్తిగతంగా నాకు అన్ని రకాల క్యారక్టర్లూ చెయ్యాలని వుంది. అయితే అటువంటి అవకాశాలు రావాలిగా అంది. నటన అయినా, ప్రేక్షకుల అభిమానమైనా అన్ని చోట్లా ఒక్కటే. మళయాళంలో నాకు లభించిన ఆదరణే ఇక్కడ కూడా దొరికింది. ఈ విధంగా తాను సంతృప్తికరమైన కెరీర్‌ను ఎంజాయ్ చేస్తున్నానని కళ్యాణి చెప్పుకొచ్చింది.



'ఒక పెళ్లాం ముద్దు- రెండో పెళ్లాం వద్దు'లో రాశి, రాజేంద్రప్రసాద్, గుర్లీన్ చోప్రా

ఛార్మీ! ఛార్మింగ్ గర్లే!

పంజాబీ అమ్మాయి, మనసిచ్చాను చిత్రంలో శ్రీకాంత్ సరసన హీరోయిన్‌గా నటించిన చార్మీ, వేషాల కోసం పడరాని పాట్లు పడుతోంది. చార్మీ ముఖం కళ కళలాడుతున్నా, పొట్ట ఎత్తుగా వుండడం వల్ల ఆమె దర్శకుడు కృష్ణవంశీకి నచ్చలేదు. శ్రీ ఆంజనేయం చిత్రంలో రెండవ హీరోయిన్ కోసం అన్వేషిస్తున్న కృష్ణవంశీకి చార్మీ కనిపించింది. వెంటనే ఆమెకు కబురు పెట్టాడు. బాడీ స్లిమ్‌గా చేసుకొంటే ఛాన్స్ ఇస్తానన్నాడట. వెంటనే చార్మీ రంగంలోకి దిగింది. జివ్వా చంపేస్తున్నా బలవంతంగా కడుపు మాడ్చుకొని రుచికరమైన కొవ్వు పదార్థాలను దూరంగా వుంచుతూ, ఆశ్చర్యపోయే రీతిలో 12 కిలోలు తగ్గిపోయింది. బరువు తగ్గాక నీకే మనసిచ్చాను చిత్రంలో ఒకపాటలో కూడా నటించింది. స్లిమ్‌గా తయారైన చార్మిని, సౌందర్య అంత నటిని చేస్తా నన్నాడట కృష్ణవంశీ. దీంతో చార్మీ, కృష్ణవంశీపైనే ఆశలు పెట్టుకొని వుంది.

సంగీతకు దైవభక్తి మెండు

ఏనీనటుల్లో సహజంగా దైవభక్తి

వేషం కోసం పడరాని పాట్లు

మెండు. వీరిలో `ఖడ్గం' ఫేం సంగీత ముందు వరుసలో వుంటుందనవచ్చు. సంగీత హైదరాబాద్‌లో వుండే పెద్దమ్మ, మహాలక్ష్మమ్మ గుడులకు తీరిక చేసుకొని తరచూ వెళ్తుంది. యాదగిరి గుట్ట లక్ష్మీ నరసింహస్వామి అంటే ఆమెకు ఎనలేని విశ్వాసం. ఇంట్లో రోజూ లక్ష్మీ పూజ చేస్తుంది. రెండుసార్లు దైవ ప్రార్థన చేస్తుంది. హైదరాబాద్ పెద్దమ్మ గుడికి వెళ్తే తాను అవ్యక్తమైన సుఖప్రాప్తస్థలోకి పోతానంటున్నది. ఏది జరగాలన్నా దైవానుగ్రహం అనుసరించే జరుగుతుంది నేది సంగీత విశ్వాసం. దైవప్రార్థన ఎవరికైనా ప్రశాంతతనిస్తుందంటుంది సంగీత.

సరసమా... ఎలా వుంటుంది?

చేసేదంతా చేసి, ఆ విషయమే తనకు తెలియదని బ్రహ్మాండ నటుడు ధనుష్ డేవిస్ తప్పించుకొంటున్నాడు. బ్యూటీ క్రిస్టినాతో సరసాలు సాగిస్తూనే తానింకా ఏకాకినే నంటున్నాడు. పసిఫిక్ డిజైన్ సెంటర్‌లో వీరిద్దరూ కలసి న్యూడ్‌గా పలు ఫోటోలకు ఫోజులు కూడా ఇచ్చారట. ఓ టాబ్లాయిడ్‌లో ఈ ఫోటోలు ప్రచురితమయ్యాయి. అవి చూపించినా కూడా ధనుష్ తనకు క్రిస్టినాతో కేవలం వృత్తిపరమైన సంబంధాలు తప్ప బయట ఆమెవరో తెలియనట్టే ప్రవర్తిస్తానని చెబుతున్నాడు. క్రిస్టినా మాత్రం కుండబద్దలు కొట్టినట్లు ధనుష్ ఎందువల్ల భయపడుతున్నాడో కానీ, నాకు ఎలాంటి భయాలు లేవు. నాకు అతనికి

కొరవ 11వపేజీలో

నిఖిత డబ్బు పిచ్చిది

సినిమా హీరోయిన్ నిఖిత ఆర్థిక శాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసింది. షేర్లు, డిబెంచర్లలో డబ్బు పెడుతుంది. నిత్యం షేర్ మార్కెట్ స్థితగతుల్ని పరిశీలిస్తుంది. ఈ అలవాటు కాలేజి రోజుల నుంచే ఆమెకు వుంది. కమర్షియల్ యాడ్స్ ద్వారా తొలి సంపాదన ఆరంభించాక ఆ డబ్బుతో షేర్స్ కొనిపెట్టమని స్నేహితులు సలహా యిచ్చారట. నిఖిత ముందు భయపడినా, తర్వాత వాటి గుర్చి డీప్ స్టడీ చెయ్యటం ప్రారంభించింది. ఇప్పుడు షేర్ మార్కెట్‌లో అనుభవజ్ఞురాలై పోయింది. ఈ కాలం హీరోయిన్లకు డబ్బు విలువ బాగా తెలుసు అనటానికి నిఖిత చక్కని ఉదాహరణ. గ్లామర్ ఫీల్డ్ నాలుగు రోజుల ముచ్చటే నని ఆమె తెలుసుకొంది. అందుకే డిమాండ్ వున్నప్పుడే నాలుగురాళ్లు వెనకేసుకొని జీవితంలో స్థిరపడి పోవాలని నిర్ణయించుకొంది.

ఆరుగురు పతివ్రతలు-బాగున్నారు

ఆరుగురు హీరోయిన్లు, ఆరుగురు హీరోలు, ఆరుగురు కమెడియన్లు, ఆరుగురు ఆడ క్యారెక్టర్ ఆర్టిస్టులు, ఆరుగురు మగ క్యారెక్టర్ ఆర్టిస్టులు, ఆరుగురు జూనియర్ ఆర్టిస్టులు, ఇలా ఒక్కోభాగంలో ఆరుగురు నటించిన చిత్రమిది. వీరంతా కొత్తవారే, అంతా అచ్చం తెలుగు వారు కావటం విశేషం. ఇందులో పాటలు లేవు, ఫైటింగులు లేవు. ఇన్ని ప్రత్యేకతలు సంతరించుకున్న ఈ చిత్రం పేరు - ``ఆరుగురు పతివ్రతలు''. ఓనికి దర్శకుడు, నిర్మాత ఇ.వి.వి. సత్యనారాయణ. కథ, స్క్రీన్ ప్లే కూడా ఆయనే వ్రాశాడు.

ఏ అమ్మాయికైనా పెళ్లి కానంత వరకు పతివ్రత అనే ప్రశ్న ఎదురవదు,పెళ్లి అయిన తర్వాతే మంచైనా, చెడైనా - మగాళ్ళ వల్లే, అంటే భర్తల వల్లే జరుగుతుంది. అటువంటి వాతావరణంలో, ఆడవారిని కల్మషరహితులు చేసే ఈ సమాజంలో, భర్తదాటు భార్యలు తాము పతివ్రతలమని ఎలా నిరూపించుకున్నారన్నదే ఈచిత్రం కథ. ఈ మోడ్రన్ సమాజంలో పెళ్లి అయిన ఆడవారు ఎలా మసలుకోవాలన్న విషయం ఈ కథ చెప్పింది

లహరి, శాంతిరావు, హారిక, అమృత, నీత, విద్య, పతివ్రతలుగా; వరుణ్, కృష్ణ, కౌశిక్, అజయ్‌కిషోర్, రవివర్మ, ఆనందరాజ్ వారి భర్తలుగా నటించారు. ఈ ఆరుగురు ఆడవాళ్లు చిన్ననాటి నుంచి స్నేహితులు, క్లాస్‌మేట్స్. పెళ్లయిన తర్వాత ఒక్కొక్కరికి ఒక్కో కథ ఏర్పడుతుంది. మనం విన్నవి, కన్నవి, నేటి సమాజంలో జరుగుతున్న

చిత్ర సమీక్ష

గ్రిద్దలూరు గోపాలరావు

అంశాలు ఈ కథల్లో చోటు చేసుకున్నాయి. ఈ ఆరు కథల్లో బాగా ఆకట్టుకునేది మొదటి కథ. అది - సీతకు (అమృత) సంబంధించింది. భర్త అందగాడు, మంచివాడు. అయితే -తొలిరాత్రిలోనే ఆమె తెలుసుకుంది - అతను నపుంసకుడని ఆమె ఒక చిత్రకారుణ్ణి ప్రేమిస్తుంది. అతనితో సంబంధం పెట్టుకుంటుంది. వారిద్దరి సంబంధాన్ని భర్త అంగీకరిస్తాడు. భర్తతో పాటు, ప్రియుడూ ఆమె ఇంట్లోనే వుంటాడు. మన సమాజం దీన్ని అనుమతించదు. వేరొకరితో విధి లేని పరిస్థితుల్లో సంబంధం పెట్టుకున్నది

కొరవ 11వపేజీలో

జిమ్మీర్‌తు

ప్రకటనదారులకు మనవి!

పత్రిక నిర్వహణ ఎంత కష్టమైందో అందరికీ తెలిసిందే. నిర్వహణ వ్యయంలోని పత్రిక వార్తా సంగ్రహణ ఖర్చులు, ప్రింటింగ్ ఖర్చులు, కాగితం ధరలు రోజురోజుకూ ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతున్నాయి. ఎంతగా ఖర్చులు తగ్గించుకున్నా ప్రకటనల పరుంబడి అందుకు సరితూగడం లేదు. ప్రకటనల రేటు పెంచక తప్పడం లేదు. అన్ని పత్రికలూ తమ ప్రకటనల రేట్లు ఎప్పటికప్పుడు పెంచినా మేము మాత్రం మీకు అందుబాటులోనే వుండాలనే సదుద్దేశ్యంతో ఇప్పటి వరకు జమీన్‌రైతు ప్రకటన రేటును పెంచలేదు.

జమీన్‌రైతు ప్రకటనదార్లు, అడ్వర్టయిజింగ్ ఏజన్సీలు సహృదయంతో మా బాధను అర్థం చేసుకొని సహకరించమని మనవి చేసుకొంటున్నాము.

ఫిబ్రవరి మొదటి వారం నుంచి ప్రకటన రేట్లు ఈ క్రింది విధముగా పెంచుతున్నాము.

సింగిల్ కాలమ్ సెంటీమీటర్... రూ 70.00లు

మొదటి పేజీ 100% అదనం **ఆఖరు పేజీ 50% అదనం**

మేనేజర్

జిల్లా వార్తలు

కావలి రైల్వే స్టేషన్‌పై విద్యార్థుల రాళ్ల వర్షం

కావలి రైల్వే స్టేషన్ మాస్టర్ కార్యాలయంపై జవహర్ భారతి కాలేజి విద్యార్థులు 14తేది సాయంత్రం రాళ్లవర్షం కురిపించారు. గత కొన్నేళ్లుగా జవహర్ భారతి విద్యార్థులు ఎప్పుడూ నిర్మానుష్యంగా వుండే కావలి రైల్వే స్టేషన్‌లో కూర్చొని చదువుకొనే అలవాటుంది. శనివారం సాయంత్రం దక్షిణ మధ్య రైల్వేకు సంబంధించిన స్పెషల్ స్క్వాడ్ స్టేషన్‌లో వున్న వారిని ప్లాట్‌ఫారం టిక్కెట్ కోసం తనిఖీ చేశారు. కూర్చొని చదువుకొంటుండిన విద్యార్థుల వద్ద టిక్కెట్లు లేకపోయేసరికి విద్యార్థులను స్టేషన్ మాస్టర్ గదిలో నిర్బంధించారు. విషయం తెలుసుకొన్న కాలేజి విద్యార్థులు స్టేషన్ మాస్టర్ కార్యాలయంపై రాళ్లవర్షం కురిపించారు. ఈ చర్యకు స్టేషన్‌లోని ప్రయాణీకులు చెల్లా చెదురైపోయారు. రైళ్లను కొద్ది సేపు నిలిపివేశారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి నిర్బంధించిన విద్యార్థులను విడిచివేయడంతో శాంతించారు.

పంచాయితీ ఉద్యోగుల అవినీతి

సంగం పంచాయతీ కార్యాలయంలో పని చేస్తున్న వుద్యోగుల అవినీతికి హద్దులేకుండా పోయింది. పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసులు, గుమస్తా రమేష్‌లు ప్రజల రక్తాన్ని పీల్చే జలగల మాదిరి తయారయ్యారు. కొత్తగా ఇల్లు కట్టుకొనేవారు, పంచాయితీ వద్ద ప్లాన్ అప్రూవల్ చేయించుకోవాలి. ఇందు కోసం పెద్ద మొత్తంలో లంచం గుంజుతున్నారు. ముంబై రహదారి ప్రక్కనే ఇల్లు నిర్మించుకొన్న టి.పెంచలరెడ్డి వద్ద ఇంటి ప్లాన్ అప్రూవల్‌కు 9వేలు లంచంగా పుచ్చుకొన్నారని ఫుకారుగా వుంది. ఇళ్ల పన్నుల వసూళ్లలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. డిమాండ్ నోటీసులో ఒక మొత్తం చెల్లించాలని చూపించి, లంచం ఇవ్వగానే ఈ మొత్తం తగ్గించి రశీదులు వ్రాస్తున్నారు. నో అబ్జెక్షన్ సర్టిఫికేట్లు, జననమరణాల సర్టిఫికేట్ల జారీలోనూ పెద్ద మొత్తాలు గుంజుతున్నారు. పంచాయితీ కార్యదర్శి స్థానికంగా నివాసం లేకుండానే జబర్దస్తీ కొనసాగిస్తున్నాడు. గుమస్తా పెన్సిల్‌తో రికార్డులు వ్రాస్తూ అవసరమైనప్పుడు మార్పు, చేర్పులు చేసేస్తున్నాడు. సర్పంచ్ కరుణాకరరెడ్డికి ఈ వ్యవహారాలన్నీ తెలిసినా మౌనం వహించడం విమర్శలకు దారితీస్తున్నది. జిల్లా పంచాయితీ అధికారి సంగం పంచాయితీ వుద్యోగులపై విచారణకు ఆదేశిస్తే దాగిన అవినీతి కథలన్నీ బయట పడతాయి.

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా గూడూరీయుడు

రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా గూడూరుకు చెందిన పి.శ్రీనివాసులురెడ్డి నియమితులయ్యారు. శ్రీనివాసులురెడ్డి గత కొన్నేళ్లుగా గూడూరు యూత్ కాంగ్రెస్‌లో చురుకైన పాత్ర పోషిస్తున్నారు.

ఆత్మకూరు కాంగ్రెస్ టికెట్ బుట్టికి కావాలట!

ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్య ఏ పార్టీలో వుంటారన్న అయోమయ స్థితి ఆ నియోజకవర్గ రాజకీయాలను అతలాకుతలం చేస్తున్నది. ఈ విషయమై వృద్ధ రాజకీయ నేత ఆనం సంజీవరెడ్డి అల్లుడు, అనంతసాగరం జడ్పీటిసి సభ్యుడు బుట్టి కృష్ణారెడ్డి 16తేది నెల్లూరులో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కృష్ణయ్య స్థానంలో ఆత్మకూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం నేను స్వీకరిస్తాను. నాకు కాంగ్రెస్ టిక్కెట్ ఇవ్వండని బుట్టి కృష్ణారెడ్డి పార్టీ అధిష్టానవర్గాన్ని కోరారు. తనకు నియోజకవర్గంలో తిరుగులేని ప్రజాదరణ వున్న దృష్ట్యా కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఇవ్వకుంటే ఇండిపెండెంట్‌గానైనా పోటీ చేస్తానని బల్లగుద్ది మరీ చెప్పారు బుట్టి కృష్ణారెడ్డిగారు.

గొట్లగుంటలో భూకబ్జా

వెంకటగిరి మండలం గొట్లగుంట గ్రామంలో దళితులకు ప్రభుత్వం సిజెఎఫ్ఎస్ పథకం క్రింద ఇచ్చిన భూమిని భూస్వామి ఒకరు బలవంతంగా ఆక్రమించేశాడు. సిజెఎఫ్ఎస్ పథకం క్రింద ప్రభుత్వం 31ఎకరాల భూమిని దళితులకు పంపిణీ చేసింది. సాగునీరు లేక లబ్దిదారులు ఈ భూమిని బీడు చేశారు. దీన్ని అదునుగా చూసుకొని భూస్వామి జి.శివరామిరెడ్డి, సర్పంచ్, పంచాయితీరాజ్ అధికార్ల సహాయంతో మార్కెటింగ్ సొసైటి నిధులతో ఈ భూమి గుండా రోడ్డు వేయించాడు. ఈ విషయమై అడిగిన భూమి సొంతదారులను దిక్కున్న చోట చెప్పుకోమన్నాడట. గ్రామంలో తన పొలం ప్రక్కనే వున్న 40ఎకరాల ప్రభుత్వ భూమిని కూడా ఈ భూస్వామి ఆక్రమించేశాడట. భూస్వామి భూస్వాహాకు అధికారులు అండగా నిలవడం సిగ్గు చేటు. ఈ వ్యవహారమై జాయింట్ కలెక్టర్ విచారణ జరిపితే బాగుంటుంది.

కావలి పొదుపు గ్యాస్‌లో గ్రూప్ లీడర్ల చేతివాటం

కావలి టౌన్‌కు 1700 గ్యాస్ కనెక్షన్లు మంజూరైనాయి. పొదుపులక్ష్మి పథకంలో అర్హులైన వారికి ఇవి ఇవ్వాలి. ఈ అర్హతానర్హతలు నిర్ణయించి, కేటాయింపు జాబితా తయారు చేసేది - మునిసిపల్ సిబ్బంది. ఆ సిబ్బంది ఇబ్బందేమీ పెట్టకుండా పేర్లు వ్రాయాలంటే ఒక్కొక్క కనెక్షన్‌కు రు150లు లంచం ఇవ్వాలని చెప్పి గ్రూప్ లీడర్లు దండుకాలు మొదలు పెట్టారు. రెండున్నర లక్షల రూపాయల వరకు దండారట - ఇప్పటికి! ఇది గ్రూప్ లీడర్ల చేతి వాటమో లేక నిజంగానే సిబ్బంది అవినీతి దాహమో తెలియదు. అడిగినంత ఇవ్వకపోతే కనెక్షన్‌కు ఎసరు వచ్చేస్తుందని భయపడి, క్యూ కట్టి మరీ ఇచ్చేస్తున్నారు - మహిళలు.

ఈ వార్తపై అధికారులెవరి చెవిన పడలేదా?

మంత్రి బావపై వంటేరు నిప్పులు

మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బావ, కావలి సాగు నీటి సంఘం అధ్యక్షుడు కేతిరెడ్డి రామకోటారెడ్డిపై, కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాలరెడ్డి నిప్పులు చెరిగారు. జలదంకి మండలం చోడవరంలో జరిగిన జెండా పండగ సభలో వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా మంత్రి మా బావ; కావలి టిక్కెట్టు నాకే అన్నిస్తాడంటూ ఒక నాయకుడు చెప్పున్న మాటలు నమ్మవద్దన్నారు. గ్రూపులు కట్టే నాయకుల వల్ల పార్టీ ప్రతిష్ట దెబ్బతింటుందని, ఈ విషయం అధిష్టానం గూడా గుర్తించిందన్నారు. పార్టీ కావలి పట్టణాధ్యక్షుడు డాక్టర్ వెంకారెడ్డి మాట్లాడుతూ వంటేరు వేణుగోపాలరెడ్డి నియోజకవర్గాన్ని కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేశారన్నారు. పార్టీ రాష్ట్ర పరిశీలకుడు ప్రకాష్‌బాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాల్యాద్రిరెడ్డి తదితరులు ఈ సభలో పాల్గొన్నారు. వేణుగోపాల్‌రెడ్డి మంత్రితో సయోధ్యతో వున్నట్లుగా బయటకు కనపడినా, బహిరంగ సభలో ఈ విధంగా వ్యాఖ్యానించడం నియోజకవర్గంలో చర్చనీయాంశమయ్యింది.

వార ఫలాలు

అనివార్య కారణాల వల్ల ఈ వారం వారఫలాలు ప్రచురించలేక పోతున్నాము. గమనించ మనవి.

- సంపాదకుడు

పంచాంగం

ఫిబ్రవరి తిథులు

ఫాల్గుణ శుద్ధ

తేది21	శని	పాడ్యమి	ప 2.18గం.ల	వరకు
తేది22	ఆది	విదియ	ప 1.59గం.ల	వరకు
తేది23	సోమ	తదియ	ప2.05గం.ల	నుండి
తేది24	మంగళ	చతుర్థి	ప2.48గం.ల	నుండి
తేది25	బుధ	పంచమి	ప 3.58గం.ల	వరకు
తేది26	గురు	షష్ఠి	సా 5.15గం.ల	వరకు
తేది27	శుక్ర	సప్తమి	రా 7.13గం.ల	వరకు

నేలమూతల శ్రీనివాస మూర్తి

జనవాణి

3వ పేజీ కొరవ

ఆత్మహతి దాడులు పెరిగిపోతున్నాయి. దీన్ని నిలువరించను అంతర్జాతీయ సమాజం తగిన యత్నాలు చేయాలి.

బుచ్చిరెడ్డిపాళెం వి.సుధీర్

In the Court of the Prl. Senior Civil Judge:: Nellore

E.P.No: 104/2003
S.C.No:42/1995

Pinakini Grameena Bank, S.A. Branch, rep. by its Branch Manager, Nellore... D.Hr

Vs

1. Bandi Bujji Reddy and anothers... J.Dr's

To

JDR No:1. Bandi Bujji Reddy S/o. Late. Rama Raghava Reddy, Vaviletipadu, Nellore Rural Mandal, Nellore Dist.

పై నెంబరుగల డి.హెచ్.ఆర్. మీ మీద డిక్రీ బాకీ మొత్తం రాబట్టుకొనుటకు పై కోర్టులో E.P. దాఖలు చేసియున్నారు. సదరు E.P.లో మీకు Rule 22 Notice నిమిత్తం తే09.03.2004దికి వాయిదా వేసి యున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10-30గంటలకు మీరు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై అభ్యంతరాలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమందు తీర్మానించబడును.

R. Satyanarayana, B.Sc., B.L.,
Y. Muralidhar Reddy, B.Sc., B.L.,
Advocates for the D.Hr., Nellore

రెండు పార్టీల కూటమి మంచిది

జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, కమ్యూనిస్టు పార్టీలు వాటి మనుగడ కోల్పోయాయి. ప్రాంతీయ పార్టీల పొత్తు లేనిదే ఎన్నికల్లో గెలవలేని పరిస్థితిలో వున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ప్రాంతీయ పార్టీలన్నీ ఒక గ్రూపు; ఒకే అభిప్రాయాలు గల జాతీయ పార్టీలన్నీ ఒకే గ్రూపుగా నిలబడి పోటీ చేస్తే బ్రిటిష్ ప్రభుత్వంలో మాదిరి దేశంలో రెండే పార్టీ లుంటాయి. కుప్పలు తెప్పలుగా రాజకీయ పార్టీలుండడం మంచిది కాదు. దీని వల్ల జనం అయోమయానికి గురికావడం మినహా మరో ప్రయోజనం కాన రావడం లేదు.

గూడూరు ఎస్.రమణయ్య

మైసూరారెడ్డి తప్పు చేశారు

కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ ఎం.వి.మైసూరారెడ్డి పార్టీని వీడి పెద్ద తప్పు చేశారు. పార్టీ సీనియర్ నాయకులు పదవుల కోసం వెంపర్లాడకూడదు. ఈ విషయంలో నేదురుమల్లి జనార్ధనరెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలి. పిసిసి అధ్యక్షునిగా పని చేస్తున్నా, ఎన్నికల సమయంలో అకస్మాత్తుగా ఆ పదవిని తొలగించి వేసినా పార్టీని పల్లెత్తు మాట అనలేదు. ఎన్నికల సమయంలో పార్టీ టిక్కెట్ ఇవ్వకపోయినా పెదవి విప్పలేదు. ముఖ్యమంత్రిగా పని చేస్తున్నప్పుడు పనికి మాలిన వివాదంతో అధిష్టానం ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయమంటే చేసేశారు. నాయకులంటే నిబద్ధత, ప్రతికూల పరిస్థితులను తట్టుకొనే మనోనిబ్బరం వుండాలి.

కావలి వి.వి.నరసింహాచార్యులు

శుష్క వాగ్దానాలు

ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ కేంద్ర, రాష్ట్ర పాలకులు ప్రజల ముందు వరాల మూటలు విప్పుతున్నారు. కానీ ఇవన్నీ నిజంగా అమలయ్యేవేనా అన్నది ఆలోచించాలి. కేంద్ర ఆర్థిక మంత్రిగాని, మిగిలిన మంత్రిత్వ శాఖలు కానీ ప్రకటించిన ఏ వరాలకు పార్లమెంటు ఆమోదం లేదు. బడ్జెట్ కేటాయింపులూ లేవు.

నెల్లూరు వి.స్వర్ణకుమారి

డోలేంద్ర గారికి అభినందనలు

జమీన్‌రైతు సంపాదకులు నెల్లూరు డోలేంద్ర ప్రసాద్ కేంద్ర చలన చిత్రాల సెన్సార్ బోర్డు సభ్యునిగా నియమితులు కావడం ఆనందకరం. ప్రసాద్ కలం పేరుతో జమీన్‌రైతులో ఆయన వ్రాసిన చిత్ర సమీక్షలు, కుండబద్దలు కొట్టినట్లుగా వుండేవి. చలన చిత్రాల్లో నేడు వస్తున్న విశృంఖలత్వం, యువతను పెడత్రోవలో ఆకర్షింపజేసే విభిన్న అశ్లీల దృశ్యాలు బోర్డు సభ్యునిగా తనదైన శైలిలో ఖండించి వున్నత ప్రమాణాలు నెలకొల్పాలని మనసారా కోరుకొంటున్నాను. భవిష్యత్తులో ఆయన మరెన్నో వున్నత పదవులు పొందాలని కోరుకొంటున్నాను.

గూడూరు జి.వి.సోమశేఖర్

50 ఏళ్ల క్రితం

3వ పేజీ కొరవ

తెలుస్తున్నది. బస్సు డ్రైవరు సయ్యద్ చోటే సాహెబ్‌ను అరెస్ట్ చేసి జామీనుపై వదలి పెట్టారు.

విమర్శకుడు

వాకాడు హైస్కూల్ నూతన భవనం

వాకాడు హైస్కూలుకు పూర్తి గదులు కట్టించి యిచ్చుటకు వాగ్దానం జేసిన వారు గాక చిల్లరగా వాగ్దానం చేసిన దాతలు:-

వేమారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఆళ్వారుశెట్టి సుందరరామయ్య కంపెనీ వారు చెరి రూ500లు; గొల్ల వెంకట సుబ్బయ్యశెట్టి, మాగుంట పిచ్చిరెడ్డి, పిండెపు వెంకటసుబ్బయ్య గారలు తలా రూ250లు; సంగీతం సుబ్బరామయ్య గారు రు150లు; కోట్లింగాల వెంకట సుబ్బయ్య, కోట నాగయ్యశెట్టి, కోట చినసుబ్బరాయలు శెట్టి, కోటవరపు సుబ్రహ్మణ్యంశెట్టి, కందుకూరు లక్ష్మీ నరసింహాచార్యులు, బేతనబోయిన వెంకట సుబ్బయ్య, నెల్లూరు నరసింహాలుశెట్టి గారలు తలా రూ100లు; దువ్వూరు పరశురామరెడ్డి, కొత్తూరు రామయ్యశెట్టి, కోట సుబ్బరామయ్యశెట్టి అల్లారెడ్డి వెంకట సుబ్బారెడ్డి గారలు తలా రూ75లు; కోట సుబ్బారావు, యడపల్లి బలరామయ్య, వేమిరెడ్డి బలరామి రెడ్డి, ఎన్.వెంకటాచారి గారలు కూడా 75లు; ఇంకనూ చిన్న మొత్తములు వాగ్దానము చేసిన దాతలు మరెందరో కలరు. పై దాతలందరికీ నా కృతజ్ఞత. భవన నిర్మాణం చురుకుగా జరుగుతున్నది. ఏప్రిల్ 7తేది ప్రారంభోత్సవం జరుగును. వాగ్దానం చేసిన దాతలందరూ మార్చి ఆఖరులోగా తమ వాగ్దానాలను చెల్లించి భవనం పని త్వరగా పూర్తి అగుటకు దోహదమివ్వాలని కోరుతున్నాను.

ఎన్.బాలకృష్ణారెడ్డి, కార్యకర్త

జిజ్ఞాసాపథం

(పూజ్యశ్రీ సాయిబాబుగారి చరిత్రబాబాజీ రచించిన సాయిభక్తి సాధన రహస్యం నుంచి కొన్ని భాగాలు)

సాయిపథం

శ్రీసాయిబాబా వంటి సమర్థ సద్గురువు తన దివ్యశక్తి చేత సాధకుని అంతరంగంలో పేరుకొని వున్న మలిన వాసనలను కొన్ని దివ్యానుభవాల ద్వారా నిర్మూలిస్తారు. ఎన్నో జన్మలు కఠోర తపస్సు చేసినా క్షాళన కాని ఎన్నో మలిన విషయవాసలను సద్గురువు కేవలం తన కృపావీక్షంతో మటుమాయం చేస్తారు. బాబా తమ లీలా ప్రబోధాల ద్వారా సద్భావనలు మన అంతరంగపు లోతులలో నాటుకొనేలా ఎలా చేయగలరనేది శ్రీసాయిబాబా చరిత్ర చదివితే ఇట్టే అవగతమవుతుంది. ఇక అంతఃకరణ మాలిన్యాన్ని శుద్ధి చేసేందుకు సద్గురువు సామాన్యంగా ఎన్నుకొనేది, వివిధ 'స్వప్నానుభవాలు'. దివ్యదర్శనాలు ఎందుకంటే, నిద్రావస్థలోనూ, సరైన ధ్యానస్థితిలోను సాధకుని అహంకారం బలహీనంగా పలుచగా వుండి, సద్గురు ప్రభావాన్ని నిరోధించకుండా గ్రహించి, ఆయన సంస్కరణ కార్యాన్ని సుగమం చేస్తుంది.

జాగ్రదావస్థలో కలిగిన అనుభవాల ప్రతికంపనలే కలల (స్వప్నాల) రూపంలో మనకవగతమవుతాయని ముందు తెలుసుకొన్నాం. కానీ, సామాన్యంగా మనకొచ్చే స్వప్నాలు మన విషయవాసనలను ఇంకా బలపరచి, వాటిని భద్రంగా హృదయపు లోతుల్లోకి నెట్టివేస్తాయి. కానీ, సద్గురు సన్నిధిలో సాధకునికి అనుభవమయ్యే స్వప్నాలు అతని అంతరాళపు లోపలి పొరలలో దాగిన వాసనలను బయటికి నెట్టి, వాటిని నిర్మూలిస్తాయి. అటువంటి దివ్యానుభవం కలిగిన తరువాత సాధకుని మనఃస్థితిలోను, ఆలోచనాధోరణిలోను, దృక్పథంలోను పెద్ద మార్పు కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఒక్కొసారి ఆ స్వప్నానుభవాలు సాధకునికి భౌతికంగానూ, తన చుట్టూ వున్న పరిస్థితులలోను కూడా మార్పులు కలుగజేస్తుంది. భీమాజీ పాటిల్‌కు వచ్చిన ప్రమాదకరమైన క్షయరోగాన్ని బాబా రెండు స్వప్నానుభవాల ద్వారా నివారించిన లీల మొదలైనవి ఇందుకుదాహరణలు. అదే మనో వాంచల్యరూపాలైన సాధారణ స్వప్నాలకు, గుర్వనుగ్రహం వల్ల కలిగిన దివ్య స్వప్నాలకు ఉన్న తేడా. ఉప్పుకప్పురాల వలె అవి చూచేందుకు ఒకేలా వున్నా, అనుభవించి చూస్తే కానీ వాటి రుచులలోని తేడా బోధపడదు. ఈ కారణంగానే మహాత్ముల దర్శనానికి, వారి సమాధి స్థానాలయిన పవిత్రక్షేత్రాలకు వెళ్లినప్పుడు కనీసం మూడు రోజులైనా 'నిద్రచేయాలనే' నియమం పెద్దలు విధించినది.

అయితే ఇక్కడ ఇంకొక్క మాట! సద్గురు సాన్నిధ్యంలో దీర్ఘకాలం వుంటూ సాధన చేసుకొనేవారిలోనే యీ సాధన పరిణామ దశలు ప్రస్ఫుటంగా కన్పిస్తాయి. ఇతరుల్లో యీ పరిణామం అంత స్పష్టంగా గమనికకు రాదు.

బ్లూమ్స్

4వ పేజీ కొరవ

పెట్రోల్, డీజిల్, ఇంజన్ ఆయిల్ కల్తీతో దగా మొదలవుతుంది. నాసిరకం, ఒకసారి వాడేసిన ఇంజన్ ఆయిల్‌ను మెజార్టీ బంకుల్లో విక్రయిస్తున్నారు. దీని వినియోగం వల్ల వాహనాలు పాడై పోతున్నాయి. పెట్రోల్ పంపుల ఏర్పాటులోనే యాజమాన్యాలు అక్రమార్జనకు ముందు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల లీటరుకు రెండు పాయింట్లు తగ్గించి పట్టించుకోవాల్సి వస్తున్నది. డీజిల్, పెట్రోల్ పట్టే వ్యక్తి, పట్టించుకొనే వారిని మాటల్లో పెడితే లీటరుకు మరో పాయింట్ తగ్గిపోయే ప్రమాదం కూడా వుంది. పక్షానికో సారి పెరుగుతున్న డీజిల్, పెట్రోల్‌రేట్లతోనూ వినియోగదారులను పెట్రోల్ బంకుల యాజమాన్యాలు దగా చేస్తున్నాయి. పెట్రోల్ బంకుల్లోదగా ఉన్నతాధికారులు తరచూ తనిఖీ చేస్తేగానీ ఆగదు.

జైలు నుంచి కోర్టుకు వీడియో లింకేజి

నెల్లూరు సెంట్రల్ జైలు నుంచి జిల్లా కోర్టుకు వీడియో లింకేజి సిస్టమ్‌ను రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర గుప్తా 16వతేది ప్రారంభించారు. ఈ సదుపాయం నాలుగేళ్ల క్రితమే ప్రారంభం కావాల్సింది. సాంకేతిక కారణాల దృష్ట్యా ప్రతిష్టంబన ఏర్పడడంతో ఆలస్యంగా ప్రారంభించాల్సి వచ్చింది. వీడియో లింకేజిని ప్రారంభించిన అనంతరంన్యాయమూర్తి, నెల్లూరు సెంట్రల్ జైలులో శిక్షననుభవిస్తున్న ఇద్దరు ఖైదీలను పలుకరించి, వారి కేసుల వివరాలు తెలుసుకొని పరిష్కరించారు. ఈ అత్యాధునిక సౌకర్యం వల్ల రిమాండ్ ఖైదీలు వాయిదాలకు నిత్యం కోర్టులకు వచ్చి పడిగాపులు కాయాల్సిన అవసరం లేదు. ఎస్కార్ట్ సిబ్బంది లేరని నెలల తరబడి జైలులోనే మగ్గిపోవాల్సిన అవసరం లేదు. కొంత మంది రిమాండ్ ఖైదీలు జైలు నుంచి కోర్టుకు తీసుకెళ్లే సమయంలో పోలీసుల కళ్లు కప్పి పరారైపోవడం వంటి సంఘటనలు దృష్టిలో పెట్టుకొని ఈ వీడియో లింకేజి విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సౌకర్యం వల్ల సమయం వృథా కాకుండా కేసులు కూడా సత్వరం పరిష్కారమయ్యే అవకాశముంది. ఈ విధానం దెబ్బ తినకుండా నడపాల్సిన బాధ్యత న్యాయవర్గాలపైనే వుంది.

మెక్లిన్స్ క్లబ్

4వ పేజీ కొరవ

రాల దొంగతనం కేసు, మరో ఐదు క్రిమినల్ కేసులు నమోదై వున్నాయి. ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డిపై పలు దౌర్జన్య కేసులు విచారణలో వున్నాయి. ఉదయగిరికే చెందిన మేకపాటి సోదరులపై గత ఎన్నికల్లో మర్రిపాడు మండలం చిలకపాడులో రిగ్గింగ్‌కు పాల్పడినట్లు కేసు నమోదై వుంది. మాజీ వక్ఫ్ బోర్డు ఛైర్మన్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి సయ్యద్ సమిపై నెల్లూరు వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో రౌడీ షీటు వుంది. మిగతా నాయకుల నేరచరితల అన్వేషణలోనూ లోక్‌సత్తా నిమగ్నమై వుంది.

ఛార్మీ

9వ పేజీ కొరవ

సంబంధం వున్నమాట వాస్తవమేనంటుంది. తనకు అమ్మాయిల్లా సిగ్గుపడే మగాళ్లంటే ఎంతో ఇష్టమని ఆమె చెబుతోంది.



నెల్లూరు టౌన్‌హాల్‌లో జరిగిన కవిత్రయ జయంతోత్సవాల్లో భాగంగా జరిగిన నన్నయ్య జయంతి సభలో వక్త ప్రొఫెసర్ లేళ్ల సత్యవతిని సత్కరిస్తున్న పొన్నాల రామసుబ్బారెడ్డి పి.వి.రమణారెడ్డి, అగస్త్యరెడ్డి వెంకురెడ్డి

చిత్రసమీక్ష

9వ పేజీ కొరవ

కాబట్టి, ఆ బంధాన్ని భర్త ఒప్పుకున్నాడు కాబట్టి - ఆమె పతివ్రత అవుతుంది.

రెండవ కథ సత్యవతిది (సీత); ఆమెకు మంచి చేసి ఆమె చేత ప్రేమించబడుతాడు, ఆమె అతన్ని పెళ్లి చేసుకుంటుంది. అతనికి నత్తి, తల్లిచాటు కుర్రాడు. వారి పెళ్లి అతని తల్లికి ఇష్టం లేదు. అత్త వేధింపులు భరించలేక ఆమె తన భర్తతో వేరేకాపురం పెడుతుంది. ఇంటతను ఆమె మీద కన్నేస్తాడు. అయినా అతని వల్లో పడకుండా తన భర్తనే ప్రేమిస్తూ అతనితోనే కాపురం చేస్తుంది.

మూడవ కథ భాగ్యానికి చెందింది (విద్య). ఆమె భర్త అనుమానపు మనిషి. అయినా ఆమెకు అన్ని సౌకర్యాలూ ఏర్పరుస్తుంటాడు. ఎవరితోనైనా లేచిపోతుందేమో నన్న భయం. అయినా భర్తను వేధించకుండా దయతో చూచుకుంటూ కాపురం చేస్తుంది, ఇలా పాతివ్రత్యాన్ని నిలుపుకునే అంశాలతో మిగతా వారి కథలు కూడా సాగుతాయి.

దర్శకుడు ఇ.వి.వి.సత్యనారాయణ చేసిన తాజా ప్రయోగమిది. ఆయన కొత్త టాలెంటును నేర్పుగా ప్రోత్సహించాడు. మంచి మెసేజ్, సెంటిమెంటు, కామెడీని చిత్రంలో మలిచాడు. ఆసక్తికరంగా తీర్చాడు, జనార్దన మహర్షి మాటలు హాస్యానికి చక్కగా ఉపకరించాయి. కమలాకర్ నేపథ్య, సంగీత సన్నివేశాలను ఉన్నతస్థాయిలో నిలిపింది త్రినేత్ర కెమెరా. ఒక్కో కథను ఒక్కో కోణంలో నవ్యంగా చిత్రీకరించింది.

స్త్రీకి సమాజంలో వున్న గొప్ప స్థానాన్ని గురించి చిత్రం చివర్లో చెప్పించటం పవర్ ఫుల్‌గా వుంది.

ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియ జేయడమేమనగా! నా క్లయింట్ డా॥ A.S రెడ్డి గారు, మన్నెం ధన్వంత్రిరెడ్డి డా॥ పులిబు రమేష్ రెడ్డి మరియొకరిపై క్రింద చూపబడిన ఆస్తులపై పార్టిషన్ మరియు ధన్వంత్రిరెడ్డి టుగాటా ఇరువురి పేర్లన వ్రాయించిన దస్తావేజులు చెల్లవని, నెల్లూరు Ist A.D.J. వారి కోర్టులో O.S.No.12/2001 అని దావా వేసి సదరు దావా పెండింగ్‌లో వున్నది. ఈ దావా ఆస్తులను పై తెల్పినవారు పరాధీనములు చేయుటకు ప్రయత్నించుచున్నట్లుగా రూఢీగా తెల్సినది. అట్టి పరాధీనములు చెల్లనేరవని నా క్లయింటను బద్ధకించ వని తెలియజేయడమైనది.

ఆస్తి వివరములు

నెల్లూరు టౌన్ మన్నెంవారివీధి (ఆనం వారివీధి) వార్డ్ నెం.14, డోర్‌నెం.100 గల ఇల్లు స్థలము, 14/120/1, 14/120/2, 14/120/3, 14/120/4 షాపు రూములు, నెల్లూరు టౌన్ కోరం వారివీధిలోని 14/98 నెంబరుగల ఖాళీ స్థలం మరియు నెల్లూరు బిట్-II గ్రామంలో సర్వే నెం.710లో 7 ఎకరముల 02సెంట్లు వ్యవసాయభూమి.

P. Nageswara Rao, B.Sc., B.L., Advocate, C&B Apartments, Dargamitta, Nellore.



పుణ్య దంపతుల స్మృతి చిహ్నంగా

వాకాటి పెంచలరెడ్డి రాధమ్మ (VPRR) ఆడిటోరియం

మూడవ మెయిల్ ప్రాంగణం, సరస్వతి నగర్, నెల్లూరు-524002 Ph: 2327788, 2318877

2004 ఫిబ్రవరి 21, శనివారం నుండి ప్రారంభం

దివ్య స్మృతిలో

- వాకాటి కుటుంబం

అభినందనలు



పాతికేళ్ల పాత్రికేయం - దోలేంద్ర ప్రసాదం

తన పాత్రికేయ రజతోత్సవం జరుపుకొన్న సంబరాన,

కేంద్ర చలన చిత్రాల సెన్సార్ బోర్డు సభ్యులైన

శ్రీ నెల్లూరు దోలేంద్ర ప్రసాద్ గారిని

అభినందిస్తూ వారికి మా హృదయ పూర్వక అభినందనలు.

యం.మురళీ మోహన్ రాజు

Cheif Executive

SITI UCN UNIVERSAL CABLE NETWORK

6/163, Old G.N.T. Road, Near Sangam Theatre, Gudur.

Ph: 08624-252086, 252389, 9885118330

యువకుడి చావు

కన్న పేగు కారణం

రెడ్డి వైపు సందేహంగా చూస్తున్నది. అది నిజమా, లేక ఎన్నికల రాజకీయ దుష్టచారమా అన్నది తెల్చవలసింది పోలీసులు. వారు అంత వరకు ఆ దిశలో స్పందించినట్లు కన్పించడం లేదు. ఎస్పీ గారు స్వయంగా శ్రద్ధ చూపి, లోతుగా దర్యాప్తు జరిపించవలసిన అవసరం చాలా వుంది!

బలహీన వర్గాల సంక్షేమానికి కృషి

రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాల అభ్యున్నతికి వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని సమాచార మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చెప్పారు. సోమవారం తోటపల్లిగూడూరు మండలం విలూకానిపల్లిలో మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో 35లక్షల మందికి రేషన్ కార్డులు పంపిణీ చేశాం. పది లక్షల మందికి నివేశన స్థలాలిచ్చాం. పేద బాలికలకు 3లక్షల 50వేల సైకిళ్లను పంచాం. జిల్లాలో 50వేల మందికి ప్రభుత్వ భూములను పంచాం. మత్స్యకారుల గృహ నిర్మాణానికి 40వేల రూపాయల చొప్పున మంజూరు చేశామన్నారు. సమావేశంలో తోటపల్లిగూడూరు మండల అధ్యక్షుడు బొమ్మి సురేంద్ర, సోమిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఎమ్మార్వో తదితరులు పాల్గొన్నారు.

కనుపర్తిపాడులో ఆనం ఇందిరా దర్శనం!

వెల్లూరు రూరల్ మండలం కనుపర్తిపాడులో రాపూరు మాజీ ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి 'ఇందిరా దర్శనం' చేశారు. ఇర్లిల్లు తిరిగి దండం పెట్టడం, జనాన్ని పలకరించడమే - ఇందిరా దర్శనమంటే! జిప చైర్మన్ వెంచలబాబు యాదవ్ ఆయనకు తోడు!

ఏండుపల్లిలో ఈ గ్రామంలో మహిళలు రామనారాయణరెడ్డిని బాగా ఆదరించారు. తెలుగుదేశం ప్రభుత్వం పనిలేక, కర్రలకు మూరు పేరుగా తయారైందని విమర్శించారు - ఉపన్యాసంలో!

వెల్లూరు రూరల్ జిప వైస్ చైర్మన్ రవికుమార్ యాదవ్; కనుపర్తిపాడు గ్రామ కాంగ్రెస్ పెద్దలు ప్రభాకరరెడ్డి, శివకుమార్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు కూడా రామనారాయణతో కలిసి వాకింగ్ చేశారు.

In the Court of the Prl. Senior Civil Judge:: Nellore

O.S.No: 119/2002

Atturu Ravi Kumar... Plaintiff

Vs

1) Dandu Rajeswari & Others... Defendants

To. (1) Dandu Rajeswari
W/o. Chandra Sekhar Reddy,
Flat No:105, Parkview Residency,
Raju Nagar, Hyderabad - 45.

2) Naidu Manohar Reddy
S/o. Audisesha Reddy,
Flat No:301, Santhi Nivas
Apartments, Dharmareddy Nagar,
Kukatpalli, Hyderabad.

NOTICE

పై దావాలోని వాది ప్రతివాదుల మీద పిర్యాదీ దావా దాఖలు చేయగా Defendants 1 మరియు 2వ ప్రతివాదుల నోటీసు నిమిత్తం తే:3.2.2004కి వాయిదా వేసి వున్నారు. కావున అక్షేపణలు వున్న యెడల పై తేదిన, పై కోర్టులో ఉ.10.30గంటలకు వాజరై అక్షేపణలు తెలుపుకోవలసినది లేనియెడల మీ పరోక్ష మున తీర్మానించబడునని తెలియ చేయడమైనది.

P.V.Ramana Reddy
P.Srinivasulu Reddy,
Advocates, Nellore.

In the Court of the Prl. Senior Civil Judge:: Nellore

E.P.No:95/2003 :: K.O.S.No:30/1994

1. Bysani Subbarathnamma rep. by its G.P.A. agent Sri B.Malakonda Rayudu and others... D.Hr

Vs

D. Srinivasulu and others... J.Dr's

To. (1) Devarala Srinivasulu
S/o. Venkaiah.
(2) Devarala Masthanamma W/o. Subrahmanyam, D.No:8/712,
Ramachandra Puram, Konda Puram Harijanawada, Nellore-2

NOTICE

పై దావా E.P.95/2003లో ప్రతివాదులకు సంబంధించిన ఆస్తిని జప్తు చేసి వేలము వేయించమని కోరుతూ దాఖలు చేయగా మీ నోటీసు నిమిత్తం తే:5.3.2004కి వాయిదా వేసి వున్నది. కావున అక్షేపణలు వున్న యెడల ఉ.10.30గంటలకు పై కోర్టులో హాజరై అక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

P. Srinivasulu Reddy, B.L.,
Advocate, Nellore



అను నిత్యం ప్రజా సేవకే అంకితమైన మనసున్న మంచి మనిషి, మా శ్రేయోభిలాషి

శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి గారికి


69వ జన్మదినోత్సవ శుభాకాంక్షలు. భగవంతుడు వారికి ఆయురారోగ్యాలతో

వింది నూరేళ్లు ప్రసాదించాలని మనసారా కోరుకొంటూ...

తుంగా దయాకర్‌రెడ్డి
సంగం మండల కాంగ్రెస్ అధ్యక్షులు

తుంగా ఇందూధర్‌రెడ్డి
కాంగ్రెస్ నాయకులు

తుంగా గిరిధర్‌రెడ్డి
జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు



శుభాకాంక్షలు



నిజం నిర్భయంగా రాయగల మేటి పాత్రికేయుడు, తనదైన శైలిలో జమీన్‌రైతు పత్రికకు ఒక ప్రత్యేకత సాధించిన మా శ్రేయోభిలాషి

శ్రీ నెల్లూరు డోలేంద్ర ప్రసాద్ గారు

కేంద్ర చలన చిత్రాల సెన్సార్ బోర్డు సభ్యులుగా నియమితులై, పాత్రికేయ రజతోత్సవం జరుపుకున్న శుభవేళ వారికి మా హృదయ పూర్వక శుభాకాంక్షలు.



మధు
S.S. డీలక్స్ ప్రి క్యూర్డ్ ప్రాసెస్
బైపాస్‌రోడ్డు, గూడూరు, చిల్లకూరు - 524 412
ఫోన్స్: 08624 - 251489, 221669

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore